# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక




**Visit TFAS Home Page http://www.tfas.net ❁ May – June 2004**

PRSRT STD
US Postage PAID

**Address Service Requested**

# Stone & Tile Outlet

**Warehouse Outlet - Factory Direct to You**

- **Granite**
- **Slate**
- **Travertine**
- **Marble**
- **Ceramic**
- **Tumbled Stones**
- **Porcelain**
- **Onyx**
- **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 21 సంచిక : 3

మే - జూన్ 2004



**Board of Trustees**
**2004 & 2005**

**President**
*Dr. Ramakrishna Seethala*
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
*Dr. Premanand Nandiwada*
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
*Dr. Rathnam Chaguturu*
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Janani Krishna*
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
*Mrs. Madhavi Vemuri*
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
*Mrs. Manju Bhargava*
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Founder Editor:** Late Dr. Kidambi Raghunath

**Editor: Dr. Murty P.Bhavaraju**, Email: bhavaraju@optonline.net, Phone: (908) 252-9434
**Associate Editors:** Mr.Anantha Sudhaker Uppala, Mrs. Radha Kasinadhuni
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Mrs. Prabha Raghunath, Dr. K.V. Rao, Mr. Bose Bethanapalli, Dr. Prasad Chodavarapu, Dr.Devarakonda Srinivasa Rao, Mr. Diwakar Peri, Dr.Pemmaraju Venugopala Rao


## మా మాట

తెలుగు కళా సమితి కార్యవర్గం ఏప్రిల్ నెలలో మారింది. Congratulations to the new trustees. వీరిలో సీతాల రామకృష్ణ, మంజు భార్గవ మన editorial committee లో చేరారు.

October 9-10 Bridgewater temple లో Vanguri Foundation, TFAS కలిసి ఒక సాహిత్య సదస్సు జరుపుతున్నారు. తెలుగు సాహిత్యంలో అభిమానం ఉన్నవారంతా అందులో పాల్గొంటారని ఆశిస్తున్నాము.

ఇది May-June సంచిక. అంటే అమెరికా తరలి వచ్చిన మనం కూడా ఈనెలలలో mothers day/ fathers day పేర్లతో తల్లిదండ్రులను గౌరవిస్తాం. మాపైతరంలో ఎంతోమంది, మాతరంలో కొంతమంది తల్లులు ఇంట్లోఉండి పిల్లలను చూసుకున్నారు, తండ్రులు ఉద్యోగాలు చేశారు. మాపిల్లల తరంలో తల్లులు, తండ్రులు పనిచేస్తోంటే, పిల్లల బాధ్యత సమస్యలు ఎక్కువయాయి. అంతేకాక, ఈ e-age లో ఆఫీసులు మనచేత ఇంట్లోకూడా బోలెడు పనులను చేయించు కుంటున్నాయి. ఈసమస్యలను పరిష్కరించడానికి అమ్మమ్మ (బామ్మ)లు, తాతలు వీలయినంత సహాయపడుతున్నారు. ఎంతోమంది ఇండియా నుంచివచ్చి ఇక్కడ మనుమలను చూసుకుంటూ, మనసులో తమ ఇండియా జీవితంగురించి ఆలోచిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఈసందర్భంలో అమ్మ- నాన్నలకు, అమ్మమ్మ-తాతలకు తెలుగు జ్యోతి ధన్యవాదాలు, శుభాకాంక్షలు.

ఎప్పటిలాగే నేను, తే.జ్యో. సంపాదకవర్గం మీకు 'ఈమెయిలు' దగ్గరలో ఉంటాం మీ అభి ప్రాయాలు వినడానికి.

\- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President -- | 5 |
| Career Paths -- Dr. Jonnada | 7 |
| మెఱుపులు: -- వేమూరి వేంకట రామనాధం | 9 |
| అయినామనుషులమే - రమ మోకిరాల | 10 |
| అమ్మ -- డా. రెజీనా | 11 |
| అమ్మల రోజు -- దోర్నాదుల సుబ్బమ్మ | 11 |
| నా ప్రశ్న - శ్రీకాంత్ అప్పలరాజు | 11 |
| నాన్నల రోజు -- దోర్నాదుల సుబ్బమ్మ | 12 |
| శ్రీచరణాలు -- గురజాడ సత్యకుమారి | 12 |
| నాన్నల రోజు -- దోర్నాదుల సుబ్బమ్మ | 13 |
| యువతా ఆలోచించు - డా. రెజీనా | 13 |
| ప్రియతమా - లహరి | 13 |
| తాంబందులు - ఎన్.ఎస్.ఎన్. మూర్తి | 17 |
| నిత్యవర్తమానత్యం - శారదాపూర్ణ | 23 |
| ఎట్లారానీతో - మంత్రవాది శ్రీరామమూర్తి | 23 |
| కోరికలేగుర్రాలైతే - పరిణం శ్రీనివాసరావు | 27 |
| సారస్వతసమూహం-వేమూరి వేంకట రామనాధం | 28 |
| Membership -- | 29 |
| Matrimonial -- | 29 |
| తరాలు - రమ మోకిరాల | 29 |
| సాహితీ ,బారతి - రమ్య | 30 |
| ఏలనో - రమ్య | 30 |
| అలాచెప్పబడింది - డా.ఎస్.వి.రామారావు | 33 |
| అమెరికాలో-జోకులు - శ్యామలా దశిక | 33 |
| 4th American Telugu Sahiti Sadassu | 33 |
| 'నీరు - మీరు' డా. పసుమర్తి | 34 |


ముఖచిత్రం: తురగా చలం


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT,
GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## FROM THE PRESIDENT ....

Dear Friends:

Namaste. I thank you all for giving me the opportunity to serve as President of TFAS. I assure you that I will do my best in serving TFAS and its members. On behalf of my executive committee I promise you that we will take TFAS a step forward and to higher level of success. I sincerely hope you will give your full support and cooperation to our energetic and enthusiastic board of trustees. The only motive of our team in joining the TFAS Board of Trustees is to guide TFAS to cater the needs of Telugu community. We will develop plans to improve youth participation as they are the future of our TFAS. We will work towards reaching more Telugus especially the young people and increase the membership. We would like to help our growing community by identifying the needs and help achieving those. We seek participation of TFAS members in the subcommittees to give new ideas and help making each TFAS function and each activity a grand success. We are open for any constructive suggestion from TFAS members. TFAS is your society and please help us taking it to new heights. ***Your enthusiasm is inspiration to us and your participation will give encouragement to us. Your Support is our Strength.***

The TFAS new executive committee consists of Prem Nandiwada-Vice President, Sunita Kanumury-Secretary, Rathnam Chaguturu-Treasurer, Madhavi Vemuri -Youth Activites, Manju Bhargava- IT Services, Pingali SubbaRao- Membership, Sudhakar Rayapudi-Community Services and Janani Krishna- Annual Events. Some of us have previously served TFAS board of trustees and have experience in running TFAS.

We are celebrating this year 20th Anniversary of TFAS. TFAS was started in 1984 as a nonprofit organization in New Jersey to foster, promote and encourage the language of Telugu, Telugu literature, arts and cultural activities of Telugus . The most important purpose is to preserve and propagate Telugu cultural heritage amongst future generations. TFAS was led by great leaders Jonnada Ramakrishna, Chalikonda Ramakrishna, Murty Bhavaraju, Satyam Sirikonda, Janani Krishna and Satyeveni Rao with the help of dedicated executive committees, and support of their families and friends and most importantly the support from TFAS members. I hope TFAS will grow bigger and stronger each year for which we need strong support from Telugu speaking people.

We want to collaborate, promote, and coordinate some common themes among the tri-state sister organizations, The Telugu Literary and Cultural Association, New York (TLCA) and The Telugu Association of Greater Delaware Valley (TAGDV). We also want to collaborate with other Indian organizations like The Carnatic Music Association of North America (CMANA) in promoting Indian culture. TFAS cosponsored with CMANA on April 11th a scintillating Vocal Music Concert by the Hyderabad Sisters.

Some of the upcoming events include Music Concert by Smt. P. Susheela on June 19th, Laghu Satavadhanam by Sri. M. Naga Phani Sarma at Bridgewater Temple Auditorium on July, Summer Picnic at Merrill Park, Woodbridge, on August 21, FTC 2004 program "Tarana Telugu Samskrithostavalu" program on Sept 5th, and 4th America Telugu Sadassu on October 9-10. Looking forward to see you all at these events.

**- Ramakrishna Seethala**

## Letter to the Editor: AN APPRECIATION

Congratulations to TFAS on completing 20 years of invaluable service to tri-state Telugu community and 'Telugu Jyothi 'serving as a bridge between Videshi-Swadeshi Telugus with Dr.Kidambi at its helm: for its vision of past (1st generation), present (1st & 2nd) and future (3rd) generations as Founder-President Dr. Jonnada visualized expertly on p.5, April 2004 issue. To Prof. VVR garu for his valuable three-four especially initiating Debates (a great success in our limited Rockland-N.Bergen community); and finally to Rajita Bhavaraju-Chennapragada (p.17) for her vivid description of her dad's stories and appreciation of the parents, an eye opener to all young adults everywhere. Also, we welcome the new editorial board to continue the yeomen services and may suggest to them that the fonts for the 'Stories' also to be a little bit bigger in future editions like the rest of the magazine for those who wish to read them-even elderly. Thanks. **P.S.Rao, Nanuet, N.Y.**

## My Memories of NRK

-- Dr. Rama K. Jonnada

With deep sorrow, I learnt of the passing of Dr. Narra Rama Koteswara Rao (affectionately known as NRK) on April 8, 2004 at his residence in North Brunswick, New Jersey.

NRK had the unique distinction of acquiring academic degrees in both Physics (M.S. from Andhra University) and Chemistry (Ph.D from University of Arkansas). After his academic education, he joined Bristol-Myers-Squibb and specialized in Nuclear Medicine.

NRK was a pillar of our community. During the pioneering days of our community (1970s), NRK helped organize many functions in his house. We had Hari Kathas, gatherings in honor of distinguished guests (e.g. movie star Jamuna) in his basement.

He organized Telugu School for our younger generation, whom he loved dearly. Later, as we began to organize our own association to help our children, he provided us with valuable guidance and advice.

NRK was a family man, pioneering community leader and a friend. Along with his family, we miss him very dearly.

May his soul rest in peace.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**FOR OLD FASHIONED DEDICATION AND SERVICE...**



**Sujani Murthy**
Sales Associate
International President's Circle

This is the best time to be **MOVING UP** in your life! **OWNERSHIP OF A HOME IS A GREAT AMERICAN TRADITION & STILL THE BEST INVESTMENT!**

I specialize in all areas of New Jersey and I can provide assistance anywhere in the USA, including school reports, new construction, resale information, and relocation packages.

Call me today for all of your real estate needs. You can reach me at (609) 750-4127 (Direct) or (609) 275-9114 (Evenings) or you can also reach me by e-mail at SujaniMurthy@Hotmail.com

I look forward to hearing from you.

**Office: (609) 799-8181 ~ Direct: (609) 750-4127**
www.ColdwellBankerMoves.com/Sujani.Murthy

COLDWELL BANKER
RESIDENTIAL BROKERAGE

©2003 Coldwell Banker Real Estate Corporation. Coldwell Banker® is a registered trademark of Coldwell Banker Corporation. An Equal Opportunity Company. Equal Housing Opportunity. Owned and operated by NRT Incorporated.

## Career Paths for Our Younger Generation

- Dr. Rama K. Jonnada, Founder-President TFAS

In the Twentieth Anniversary issue of Telugu Jyothi, I wrote about addressing the needs of our second generation as they thrive in succeeding as America changes demographically, politically and economically. Here is my attempt to initiate a process to help them.

Irrespective of the profession one chooses, there are some common characteristics one should develop in order to succeed. They are: self-confidence, work ethic, drive and dedication, commitment, curiosity goal orientation, interpersonal relationships, and communications (both verbal and written).

In addition, one should know their strengths and weaknesses, and learn to utilize these strengths and develop skills to overcome weaknesses. Professionals in an organizational setting should seek influential mentors to guide their careers.

Last but not least is the maintenance of good health. Regular medical check-ups and exercise is a must. A common disease that afflicts many Andhras is diabetes, which has a devastating affect as one gets older. Early detection of the disease can delay its long-term effects. If unchecked, diabetes can cause heart attack, stroke, blindness and kidney failure.

One should also consider long term financial planning. People working for corporations will have a rude awakening compared to their parents. The younger generation will receive less retirement pay and medical benefits as the corporations are devising schemes to reduce their financial obligations to retirees. Also, the Federal Government is proposing changes to Social Security eligibility. (Currently, people are eligible for Social Security when they reach 65 years of age. Governments proposals are to extend the eligibility age limit beyond sixty-five years). The bottom line is that one cannot depend on their company or the Federal Government to live with dignity after retirement.

One has to plan for their retirement through proper financial planning. Various options such as the following are available for this purpose.

1. Buy a home;
2. Participate in your company 401K plan. However, do not put all eggs in one basket. i.e. Do not buy your company stock exclusively;
3. Invest in stock market through investment companies such as Fidelity, Vanguard, etc.;
4. Generate supplemental income through a small business which can come handy after retirement;
5. Acquire rental property; and
6. Purchase life insurance.

Now let us turn our attention to the individual professional fields. Typical professional fields include:

1. Manufacturing (e.g. electronics) and computer services
2. Medical Services
3. Financial Services ( Accounting, Insurance, Investment)
4. Pharmacy
5. Hotel & Travel Industry
6. Research & Education
7. Small Business & Franchise ownership
8. Political Leadership
9. Legal Profession

It should be noted that this list is not exhaustive.

Figure 1 illustrates a generic professional career path alternative tree. This generic tree applies to the first six professional fields listed above, It should be observed that one can fail along the way at any point in their career path due to various reasons.

We at Telugu Jyothi are soliciting articles from members that have experience in these professional fields. These articles will then be published in subsequent issues of Telugu Jyothi.

High School and Undergraduate Education →
Graduate Studies that Lead to Chosen Profession →
Start Professional Career →
**Alternates:**
-- Professional Career
-- Move to Management: Pursue MBA
-- Become an Entrepreneur
-- Move to Executive Level: Broaden Business knowledge
-- CEO

**Figure 1: Professional Career Path Alternative Tree**

## Care to join the Rat Race?

A boat docked in a tiny Mexican village. An American tourist complimented the Mexican fisherman on the quality of his fish and asked how long it took him to catch them. "Not very long," answered the Mexican.

"But then, why didn't you stay out longer and catch more?" asked the American.

The Mexican explained that his small catch was sufficient to meet his needs and those of his family.

The American asked, "But what do you do with the rest of your time?"

"I sleep late, fish a little, play with my children, and take a siesta with my wife In the evenings, I go into the village to see my friends, have a few drinks, play the guitar, and sing a few songs . . .I have a full life."

The American interrupted, "I have an MBA from Harvard and I can help you! You should start by fishing longer every day. You can then sell the extra fish you catch. With the extra revenue, you can buy a bigger boat. With the extra money the larger boat will bring, you can buy a second one and a third one and so on until you have an entire fleet of trawlers. Instead of selling your fish to a middleman, you can negotiate directly with the processing plants and maybe even open your own plant. You can then leave this little village and move to Mexico City, Los Angeles, or even New York City! From there you can direct your huge enterprise."

"How long would that take?" asked the Mexican.

"Twenty, perhaps twenty-five years," replied the American.

"And after that?" (see page 26)

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**
**652 GROVE AVE**
**EDISON NJ 08820**
**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# ఆశకు అంతు లేదు

- వేమూరి వేంకట రామనాథం

'ఆశకు అంతు లేదు' అన్న నానుడి అఱువది యేండ్ల క్రిందనే అమెరికాలో అందఱకు తెలిసిందేమో, ఇక్కడ ఒక రాజ్యాంగ నిబంధన సృష్టించారు: 'ఒక వ్యక్తి రెండు సార్ల కన్న మించి అధ్యక్షుడుగా ఉండ రాదని'. బ్రదికి పోయినారు, లేదా కొందఱు ఆశకు అంతు లేనట్లు అదే పనిగా వైట్ హౌస్ చుట్టూ తిరుగుతూ ఉండేవారు.

ఇలాటి తప్పునిసరి బిరడా లేని దేశాలెన్నో ఉన్నయి. నిజానికి ఈ తరగతివే లెక్కకు మిక్కిలిగా కనపడతాయి - ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఈ మధ్యనే బానిసత్వం వదలి స్వాతంత్ర్యం వచ్చిన ప్రదేశాలలో.

అత్యుత్తమ-ఉదాహరణం: 'మాలీ' అన్న ఆఫ్రికన్ దేశంలో 'బండా' అనే అధ్యక్షుడు ఆజన్మ-అధ్యక్ష్యుడుగా ఉండేట్లు ఆ దేశం రాజ్యాంగం లోనే ఇమిడ్చాడు. పాపం, అతనిని అని లాభం ఏముంది, వారి చట్టం అలా ఉంది, అందు వలన అతని యేటేటి ఆశకు అసలు అవసరమే లేక పోయింది, అని మనం ఎంచవచ్చును.

అలా కాకుండా, మధ్య మధ్య ఎన్నిక అన్న బొమ్మలాట కల్పించి, తిరిగి తానే అధ్యక్షుడుగా పెద్ద వోటు శాతంతో ఎన్నుకొనబడిన ప్రఖ్యాత పురుషు లెందఱో ఉన్నారు. టాంజెనియా లో నైరేరీ, జాంబియా లో కౌండా, కీనియా లో కెనియట్టా, మాయి, ఉగాండ లో ఇడీ అమీన్, కాంగో లో మొబోటో, ఫిలిప్పీన్సు లో మార్కోస్, పనామా లో నోరియేగా, జింబాబ్వే లో ముగాబే, మొదలయిన వారు. వీరందఱి లో ఉన్న అధికార-ఆశ అనంతం. యుగోస్లావియా లో పకడ్బందీగా ప్రభుత్వం ఎన్నేళ్ళో నడిపిన మార్షల్ టిటోను గూర్చి ఒక హాస్యోక్తి ఉండేది: ఆయన తన 'విల్లు' వ్రాస్తూ, ఇలా మొదలుపెట్టాడట: 'నేను మరణిస్తే' అని, అంతే కాని, 'నేను మరణించి నప్పుడు' అని కాదు.

ఇలాంటి ఉదాహరణలు కొన్నింటిలో ఆ కాలంలో అది అంతు లేని ఆశ అని ప్రజలకు స్ఫుటంగా అనిపించేది కాదు. గొప్ప ఉదాహరణ మన జవహర్ లాల్ నెహ్రూ. ఆయన ప్రభుత్వం రోజుల లో బుద్ధి యెఱిగి యున్న నా బోటి వారికి, తనది ప్రధాని పదవి కోసం 'ఆశ' అని కాని, దానికి 'అంతు' లేదు అని కాని అనిపించేది కాదు. ప్రజా హృదయం లో ఆయనకు అలాంటి ఆశ అంతు లేనిదిగా ఉండ వలె నన్నదే బహుశః నిక్కమైన పరిస్థితి యేమో. అయితే క్రమంగా శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధాని-ఆసనం అలంకరించిన కాలక్రమం లో -క్షమించండి-ఈ వ్యాస శీర్షకం చాల మంది దూరదృష్టిమంతుల లో సబబైన వ్యాఖ యేమో నని అనిపించ మొదలయింది. క్రమంగా, విధి చెలగాటం లో అది నెహ్రూ కుటుంబానికి ప్రధాని సింహాసన-ఆశ గా స్థిరపడి నట్లు తోచ సాగింది. మఱీ సమకాలిక పరిస్థితు లవటం చేత, ఇంత కన్న ఎక్కువగా ఈ ఉదాహరణల వెంటపడను. అంతు లేని ఆశ ఒక వ్యక్తిపరంగా కాక ఒక కుటుంబపరంగా దాని సభ్యులలోను, అనుయాయులలోను గూడు కట్టు కొన్నదని పెక్కురి ఊహ. అది నూటికి నూరు పాళ్ళు సమంజసమా అన్న చర్చ నా వ్యాసానికి అనవసరం అలాంటి ఊహ దేశం లో చెలరేగి యున్న దన్నదే యిక్కడ ప్రస్తుతాంశం.

ఇంత వఱకు ఆశను రాజకీయాధికారస్వామ్యం దృష్ట్యా పరిశీలించాము. ఒక విధంగా ఇది యితరము లైన చిలువలు పలువలను కప్పి పుచ్చుతుంది. దాని వలన, మనం మామూలుగా 'ఆశ' అన్న పదాన్ని డబ్బు తాపత్రయంగా అనుకుంటామే, అది నివురు కప్పిన నిప్పులా ఉండటం సులభంగా సాధ్యమే కాక, ఇటీవల బహిరంగ న్యాయ విచారణలలోని అర్థం గ్రహిస్తే, అది చాల ఉదాహరణల లో నిజమేమో అనిపిస్తుంది. ఒక ఇటీవలి వ్యక్తిని పేర్కొన వచ్చును: ఇండొనీషియా లోని సుహార్తో! మఱొక ఉదాహరణ కావలెనంటే, ఫిలిప్పీన్స్ కు చెందిన ఫెర్డినాండ్ మార్కోస్. ఆయన మాట అటుంచి, ఆయన సతీమణి (ఇమెల్డా) కు గల పాదరక్షల ఆశకు అంతు లేదని ప్రతీతి. అలాగే సదాం హుస్సేన్ కుమారుల మోటారు కార్ల ఆశకు! (కథల లోని సుల్తాన్ ల అంతఃపురం లాగా ఇలాంటి విశ్రమ స్థానాలు విరివిగా ఉండేవి.)

ఇతర దేశాల ఉదాహరణలు చూస్తున్నాము, పక్షపాతదృష్టి తో, అనికోనక్కర లేదు. మన దేశం (ఇండియా) మఱచామని తలచకండి. ఇటీవల సంభవించిన యు.టి.ఐ. దారుణ మైన 'దివాళా' సందర్భం లో - పత్రికల వార్తలను బట్టి - ప్రధాన నిర్వాహకుల దగ్గఱ ఎన్ని కోట్ల రూపాయలు పట్టు బడినాయో! ఏదో చిన్న తరహా ఆశ కాదు, ఆశకు అంతు లేదు అన్న యీ వ్యాసానికి సమర్ధన చేకూర్చే మొత్తాల లో!

తార్కికంగా ఆలోచిస్తే, మొదటిలో ఒక చిన్న ప్రశ్న రేకెత్తుతుంది. అన్ని కోట్ల రూపాయలు ఏమి చేసికోవలె నని, తనతో తీసుకు పోతాడా, అని. ఇటీవల అమెరికా లో ప్రతి దినము పెద్ద పెద్ద దురాశా కథలు బై టకు వస్తున్నాయి. ఇక్కడి వ్యాపార పరిమాణం పెద్దది కనుక, దురాశ యొక్క పరిమాణం కూడ అలాగే ఉంటుంది. ఈ వ్యాసం వ్రాసేప్పుడు టి.వి. అన్ని చానెల్సు మ్రోగుతున్న మార్తా స్టూవర్ట్ ఈ వ్యాస శీర్షకానికి నారు వంటిది. నా బోటి వారికి బెదరు - అచ్చెరువు కాదు - కలిగించే ఒక 'టుమ్రీ': ఇప్పటికే ఆమెకు కోర్టు వ్యయాల క్రింద నాలుగు వందల మిలియను డాలరులు అయినవట! వార్త సరిగా విన్నా ననుకుంటాను. మీడియా వారు తళుక్కు మనిపించిన ఈ అంకె అటు ఇటు అయినా, ఈ ప్రఖ్యాత వ్యాపార ప్రాజ్ఞురాలి ఆశకు అంతు ఉన్నదా అన్న సందేహం కలుగక మానదు. మిలియన్ అంటే యేమో లెక్కల పుస్తకాల లో 'ఎన్ని సున్నలు' అన్న సందర్భం లో మాత్రమే కొంచం పరిచయం అయిన చాల మందికి ఇది వింతగా ఉండ వచ్చు. కాని డబ్బు తినటం నేర్చిన

వారికి ? ఉ. ఈ మధ్య విన్నాము, అమెరికాలోనే: ఒక ధనికుడు తన భార్య జన్మ దినానికి కొన్ని మిలియనులు వ్యయం చేశాడట!

చిన్నప్పుడు విన్న కథ ఒకటి గుర్తు వస్తున్నది. పెద్ద తోటలు గల యజమాని యొకడు తన క్రింద నమ్మకమైన గుమాస్తాగా ఒక పేదవానిని తీసికొన్నాడట, అనుభవం గల ధనికుడి నొకడిని 'కాదు' అని. 'ఇదేమండీ నాకు ఇంత వ్యాపారం గుఱించి తెలియదే' అని ఆ అమాయకుడు వెఱపు సూచించగానే, యజమాని అన్నడట, 'చూడు, నీవు నన్ను దగా చెసినా, యే తోటకూర కాడలో యెత్తుకు పోతావు. వాడైతే, తోటలు తోటలే కాజేయ గలడు.'

ఆశ అన్నది ఈదర గాలిగా మొదలై, సుడిగాలిగా వంకరలు తిరుగుతూ, తుపానుగా భీకరమవుతుంది.

ఇంత వఱకు 'ఆశా" కు మన వాడుకలో గల సార్థక భావం పురస్కరించికొని మనం చర్చ నడిపించాము. అది మంచి కొఱకు కూడ చెలరేగ వచ్చు గదా! ముఖ్యంగా మూడు పథాలలో:

ఒకటి: పరోపకారం చేయ వలె నన్న కుతూహలం. ఇది యెందఱకు లేదు? చాల మంది లో ధనానికైన అంతు లేని ఆశతో పాటు ఇది తటస్థిస్తుంది.

రెండు: సత్త్వ బుద్ధి పెంచుకొన వలె నన్న ఆరాటానికై భగవద్గీత చదువ నక్కఱ లేదు, మనసులోని మంచితనం చంపుకొనని మానవు డెవడైనా ఈ ఉబలాటం లో ఏదో సమయాన చిక్కుకుంటాడు. అది అసంభవమైన వ్యక్తి 'అమానుష' తుల్యుడు.

మూడు: ముక్తికొఱకు క్రమంగా ఆశ పెరుగుతుంది. ఇది యెలా లభ్య మవ గలదో యెవటి కెఱుక? ఆ కారణంగా దాని కోసమైన తపన క్రమ క్రమాభివృద్ధి చెందుతూ మానవుని మనస్సును చుట్టి వేస్తుంది.

ఈ మూడు త్రోవలలోను కల్గిన ఆశకు నిజంగా అంతు లేనట్లయితే, యెంత ప్రశంసనీయము! అయితే ఆ ఆశ నిశ్చితంగా, తిరుగు లేకుండా హృదయంలో స్థావరం కావటం మనం అనుకొన్నంత సులభం కాదు. ఈ వ్యాసం లో చర్చా సమగ్రత కోసం సూచించి నంత సామాన్యం కాదు. అందు వలన నేమో, 'ఆశకు అంతు లేదు' అ నగానే 'పేరాస'కు అన్న భావం మన మనస్సులో తటాలున తగులుతుంది.

మఱొక తార్కికాంశం ఉన్నది. ఈ మూడు రకములైన ఆశ కు మధ్య మధ్య అడ్డంకులు కలిగించుకు పోవటం సులభం, ఎందు కనగా, వాటి వలన ఐహిక సుఖానికి గాని, తక్షణ భోగానికి గాని, ధన సంపాదనకు గాని, ఆటంకాలు కల్గవు. కాని పేరాసకు మధ్య మధ్య సంకెళ్ళు తగిలించటం వల్ల ఐహికంగా నష్టం వస్తుంది పైగా, 'ఈ ఒక్క సారి' అని ఎప్పటి కప్పుడు అపసవ్యంగా దురాశ త్రోవన గంతు వేయ బుద్ధి అవుతుంది.

'ఆశ', 'పేరాస' అన్న పదాలు కేవలం ధన విషయంగా నే అర్థం చేసికో నక్క ఱ లేదు. అంత కన్న మనోవేదన కలిగించేది మఱొకటి ఉంది: కీర్తి కోసం కండూతి. ఇది అందఱికి సహజమే, పాండిత్యం గల కవుల లో కూడ. ఇక్కడ విశ్లేష ణాంశం ఏమంటే, వారికి గలది పాండిత్యం కాని వివేకం కాదు. ఇది కూడ కలిగిన మాన్యులు - కొందఱు లేక పో లేదు - వందనీయులు.

'ఆశ' అనగా ఆకాశం అని కూడ అర్థం ఉంది. ఆకాశం అనంతం అది దాని సహజత్వం. అంతేకాదు, అది 'శూన్యం అదే దాని స్వరూపం !

---

## అయినా మనుషులమే

- రమ మోకిరాల, వరంగల్

ప్రకృతి భయంకర విలయ తాండవం
వేలకొద్ది ప్రాణుల జల సమాధి
ఎటుచూసినా కుప్పలు తెప్పలుగా
మృతదేహాలు జంత కళేబరాలు

అబ్బ! పోనిద్దురూ! వెధవ గోల
దీపావళికి ఫ్రైడ్ రైస్ చేయనా! పులిహోర చేయనా!

టర్కీలో అతి విషాధ సంఘటన
తీవ్ర భూకంపంలో
లక్షలాది జనం భూగర్భంలో
అమాయకంగా నిద్రిస్తున్న పిల్లల్ని
తల్లే కబళిస్తే నిస్సహాయంగా, దీనంగా

ఏమండీ! ఎప్పుడూ ఏంటా ఆలోచన
ఫంక్షన్‌కి రవ్వల నెక్లెస్ పెట్టుకోనా! ముత్యాలహారం వేసుకోనా!

బాంబు పేలుడులో, భద్రతా జవాను బలి
ఎక్కడో తల్లిపేగులో నులి
మత ఘర్షణల్లో మానవత్వం
మంటల్లో ఆహుతి!
రాజకీయ కక్షలతో
రగులుతున్న చితి

అయినా! మేమంతా నిర్వికారంగా, నిర్లక్షంగా, యాంత్రికంగా
పెళ్ళిపేరంటాలలో, పండుగ వేడుకల్లో, విందు విలాసాల్లో
మునిగి తేలుతూ.

# అమ్మ

ఎన్నో కష్టాలు మాకై అనుభవించావు
నా ఉన్నతికి అహర్నిశలు శ్రమించావు
నా సంతానాన్ని తీర్చిదిద్దావు
ఓ దయామయీ తీర్చుకోలేను నీ ఋణం
కరుణకు అమ్మ ప్రతిరూపం
సహనానికి సరిహద్దు అమ్మే
నీ ప్రేమామృతాన్ని అందుకున్నామందరం
ప్రతిఫలాన్ని ఏనాడు ఆపేక్షించలేదు నీ మనం॥
నీవు తిన్నావో లేదో మాకై ఉంచావు అమృతఫలం
విద్యాభివృద్ధికై పాటుపడ్డావు అహరహం
స్వార్థాన్ని ఆశించలేదు ఏక్షణం
పరుల కొఱకే పాటుపడ్డావు నిరంతరం
గర్భశోకాన్ని భరించావు ముమ్మారు
ఏదేవునికి ఏమని పెట్టుకొన్నావో మొర
అనాయాస మరణం యిమ్మనలేదా?
మూడు రాత్రులున్నావే మరణశయ్యమీద
కనికరించిన ఆ పరమాత్మ
రమ్మన్నాడు నిన్ను తన చెంతకు
మమ్మల్నందరిని వదిలి ఎలా వెళ్ళావు?
కాదు మీకై ఎదురు చూస్తున్నానంటావా?
అమ్మా అన్న పిలుపుకు అందనంత దూరమైన నిన్ను
ఎక్కడున్నావని వెతకను నేను
మళ్ళీ ఎవరి రూపంలో ప్రభవిస్తావు?
ఎప్పుడు నాకీ దుఃఖసాగర విముక్తి?
దేవుని ప్రతిరూపం అమ్మంట
ఆమె మనసు అమృతమంట
జన్మజన్మలకు ఈ అమ్మే కావాలనుకుంట
అమ్మ ఉంటే ప్రతిరోజు సిరుల పంట
కనులు అలసినా కనికరించదు విధి
పొగిలి పొగిలి యేడ్చినా బ్రతికిరాదు
అమ్మే మనజీవిత భాండం
తొణికిందా మరి బ్రతుకు శూన్యం
కాలగర్భంలో కలిసిపోయిన అమ్మా
కదలిరా నన్నోదార్చను
కడలిలాంటి సంసారాన్ని ఈదిన నేర్పరీ
నా కన్నీటి జీవిత నావను దరిచేర్చు శార్వరీ!

-డా॥ రెజీనా

# 'అమ్మల రోజు' (Mothers Day)

అమ్మను విస్మరించక స్మరించాలనే పవిత్రీకరణ 'నాదంది' 'అమ్మలదినం'...
అమ్మ సామ్రాజ్యంలో అంతరాలుండవు...
చెడుని నియంత్రించి...మంచిని మంత్రించడం అమలౌతుందక్కడ...
అమ్మకు సరితూగే మమకారం ఏదీలేదు...
అమ్మ మనసుని తూచే పరికరమూ లేదు...
అమ్మొక జీవన జీవవాహిని...అమృతకలశం...అద్భుత దీపం...
అమ్మవాడిలో ఆనందానికి, అమ్మచూపుల్లో చల్లదనానికి వెలలేదు..
కంటికి కనురెప్పలాంటిది అమ్మే...
ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో చోటిచ్చేది అమ్మే...
బిడ్డసుఖంకోసం నిరంతరం పన్నేసే ఆలోచనల యంత్రంగా...
బిడ్డకు ఆకృతినిచ్చి ఊపిరి పోసే శరీర నిర్మాతగా...
బిడ్డనుండి ప్రతిఫలాన్నాశించని నిస్వార్థ జీవిగా...
బిడ్డ శరీరంలో మురికిని తొలగిస్తూ మురిపాలు చూస్తూ మురిసే మూర్తిగా...
బిడ్డలో భయాన్ని పోగొట్టి అభయాన్నిచ్చే ధైర్యశీలిగా...
బిడ్డకోసం సర్వస్వం త్యాగంచేసే త్యాగశీలిగా...
బిడ్డ మహనీయంగా..మాననీయంగా వుండాలనే అభిమానధనురాలిగా...
పదాల్లో అక్షరంలా...అక్షరాల్లో పదంగా...
తన ఉనికిని చాటుకొనే ఏకైక వ్యక్తి అమ్మ...!
అమ్మతో అనుభూతులు పంచుకోవడంలో...
అమ్మను పర్యవేక్షిస్తూ... పరిరక్షిస్తుండడంలో...
కృతజ్ఞత తీర్చుకొంటూ, కృతార్థత పొందాలనుకోవడంలో...
నిండిన గొప్ప తృప్తి...మరెందులోనూ లేదు...
ఈ సత్యాన్ని గుర్తించి అమ్మను అపూర్వంగా భావించి..
నీకై శ్రమించిన మాతృమూర్తి ఆరాధనీయమని...
చాటిచెప్పే ఈ 'అమ్మల దినాన్ని' శ్లాఘిస్తూ...
మహిళోన్నతికి శంఖారావంగా భావిస్తూ...
సంతోషిస్తూ... హారతులిస్తున్నా...
అమ్మ మనసు నొప్పించనని మాటయివ్వడమే...
అమ్మలదినపు గొప్ప ప్రాముఖ్యత..!

-దోర్నాదుల సుబ్బమ్మ

## నా ప్రశ్న (?)

ఒకతిది వేరొకడు భోంచేస్తూంటే -
"పరాయి సొమ్ము పరమ రుచ్యమ"ని చూస్తూ ఊరుకున్నా-
ఒకడిని ఇంకొకడు 'ఇద్దిగా దోచేస్తూంటే -
"ఎదిగేందుకిదేనా మార్గమ"ని యోచిస్తున్నా -
మనిషిని మనిషే కబళిస్తూంటే -
"ఇక్కడి పైశాచికత్వపు పైత్యమ"ని పరుషంగా ప్రశ్నిస్తున్నాం!

-శ్రీకాంత్ అప్పలరాజు

## 'నాన్నల రోజు'...నా ప్రతిస్పందన

'నాన్నలదినం' కాలక్షేపానికైతే..కాలం ఆక్షేపిస్తుంది...
నాన్నల దినాన్ని నిక్షేపంలా భావిస్తే .. శుభాకాంక్షలందిస్తుంది.
నాన్నకు ఒక ప్రత్యేకతను ఆపాదించడమా? ఆశించడమా? ఏది ఏమైనా...
నాన్నల దినం కు ప్రత్యేక స్థానాన్నిచ్చి, కీర్తించడం కర్తవ్యం...!

నాన్నే ముఖద్వారం...నా జీవిత పుస్తక భాండాగారానికి...
నాన్నే సారథి...నా భవితవ్యపు రథానికి...
నాన్నే వారధి...నా భావస్వప్న సాగరానికి...
నాన్నే... నా మనోరథాల్ని తీర్చగలిగిన వారసుడు...!

నాన్నే... నాలో చెడుని నియంత్రించే యంత్రం.
నాన్నే...నాకు మంచిని మంత్రించే మంత్రం...
నాన్నే...నాకు ముద్దుమురిపాలిచ్చే తంత్రం...
నాన్నే...నన్ను శాసించగల శక్తివంతుడు...!

నాన్న నా ఊహల్ని ఉన్నతంతా ఊహించే భావుకుడు...
నాన్న నా ఆకల్ని ఆవలితీరం చేర్చగలిగే నావికుడు..
నాన్న నాకు నిరంతరం ప్రేమను పంచియిచ్చే ప్రేమికుడు...
నాన్న నాకోసం అహర్నిశమూ శ్రమించే శ్రామికుడు...!

నాన్న నన్ను పరిక్షిస్తూ పరిరక్షించే పరికరం...
నాన్న సన్నిహితం...అన్నివేళలా...అన్ని విధాలైన సౌకర్యం...
నాన్న నా ఆంతర్యంలో దాచుకొన్న అక్షయపాత్ర...
నాన్న నా అభ్యున్నతిని ఆకాంక్షించే నిస్వార్థపరుడు...

నాన్న నా జీవితానిక్కావల్సిన ఉపాధినిచ్చే కళాశాల...
నాన్న నా కళలకు ప్రతిభతెచ్చే ప్రయోగశాల...
నాన్న...ఈ లోకాన్ని గురించి చెప్పిన మొదటి పాఠశాల...
నాన్న...నా పలుకులకే తనువులకిస్తాననే నిష్కల్మష హృదయుడు!

నాన్న అనుబంధం అదృష్టాల్లోకెల్లా అదృష్టం...
నాన్నకే వుంది నన్ను నిర్దేశించే అధికారం...
నాన్న సహచర్యం ధైర్యసాహసాల నిలయం...
నాన్నే...నన్ను కలకాలం జీవింపచేసే ఔషధాల ఆలయం..!

నాన్న నా అలసత్వానికి సేదతీర్చే సెలయేరు..
నాన్న నా చిరునవ్వుల్ని ప్రాణవాయువుగానింపుకొన్న సిలిండరు...
నాన్న నా క్షేమాన్ని ఎప్పటికప్పుడు సూచించే క్యాలెండరు
నాన్న... నన్నే తన సర్వస్వంగా భావించే తాత్వికుడు...!

నాన్న తన తపస్సుతో నాకు యశస్సు నింపాలంటాడు..
నాన్న నా చుట్టూ వున్న తమస్సు తొలగించి ఉషస్సు నివ్వాలంటాడు...
నా సమస్యల్ని తేలిగ్గా తేల్చేసి మంచి ఫలితాన్నందివ్వాలంటాడు..
నేను తృప్తిగా సాగిపోతుంటే..తాను తృప్తిపడే మహావ్యక్తి...నాన్న...!

నాన్నా...అని ఎన్నిమారులు పలికినా...నోటికి తనివి తీరను...
నాన్నా...అనే పిలుపే అనంత సౌకుమార్యం...సౌందర్యం...
నాన్నల దినం... అనంతసృష్టిలో అల్లుకుపోయిన అమూల్యం...
నాన్నల దినంలో.... అమూల్యాలకీ...అమూల్యమైన నాందీ...నాన్న...!

నాన్న...నాకు... సృష్టి అనుగ్రహించిన అపూర్వం...
నాన్న సృష్టించిన నేను నాన్నకే అపూర్వమైన వరం...
నాన్న, నేను సృష్టిలో...అపూర్వానుగ్రహాలమౌతాం.
నాన్నల దినాన్ని అందంగా...ఆనందంగా మలచుకొంటాం.

-దోర్నాదుల సుబ్బమ్మ

---

## శ్రీచరణాలు

నా హృదయంలో నల్లని ఆ పాదాలు
దహరాకాశంలో చల్లని మెరుపులు
భవాటవిలో మార్గదర్శకులు
అజ్ఞాన తిమిరంలో కాంతి దీపాలు
నిస్పృహల ఎడారిలో ఒయాసిస్సులు
నిరాశల తుఫానులో సాగే
జీవన నౌకకు తీరాలు
దినమల్లా అల్లాడిన
ముసలి పక్షులకు గూళ్లు
ఆశల పందిరికి సుమల్లెల తీగలు
జ్ఞానతృష్ణను తీర్చె సెలయేళ్లు
ఆశల మల్లెల తీగలకు పందిళ్లు
ఎదిగే జీవన లతలకు
ఆధారపు అశ్వత్థవృక్షాలు
ఆచరణాల మంజీర రవళులు
నా జీవన నాటిక కాహళులు
సుతిమెత్తని పాదాల సవ్వడులు
అతిలోకపు కారుణ్య సంకేతాలు
క్షణక్షణం కనుమరుగయ్యే
మణికాంచన రేవుదీపాలు
అవే నాధ్యానమగమ్యాలు

-గురజాడ సత్యకుమారి

## 'నాన్నల రోజు' (Fathers Day )

నాన్నలదినంలో పిల్లలు కానుకలిచ్చి కౌగిలించుకోవడంతోనే సరిపోదు..!
నాన్న, సంతలో పిల్లలు నచ్చిన సరుకు తెచ్చివ్వడమే సరికాదు..!
నాన్న అనుబంధం పంచభూతాలున్న ప్రతిచోటా నెలకొని వుంది...!
నాన్నల దినం పంచేంద్రియ పరిజ్ఞానం వున్న ప్రతి ఒక్కరికీ అభిమానం..!
నాన్న పదంలో అర్థం, పరమార్థం, బరువు, బాధ్యత నెలకొని వుంటాయి..!
నాన్న ఇంటికి బలమైన ఆధారం...జీవితానికి దాత..విధాత...!
నాన్నాపిల్లల మధ్య అభిమానం ముందుండి సాగితేనే సౌఖ్యాలు...!
నాన్నా...నాఅభిమతాల్ని, అభిప్రాయాల్ని చిరస్మరణీయం చెయ్యాలని కోరుతున్నా..
నాన్న అమ్మకంటె అధికుణ్ణనుకోక అమ్మను అమ్మగానే మిగలనివ్వాలి...!
నాన్న నాకు వెన్నెముకైతే...నాన్నకు నేను గుండె నౌతా..!
నాన్న సింహాసనంలో మరెవ్వరూ వొద్దు...నాన్న స్థానం నాన్నకే అలంకారం...!
నాన్న సంస్కారం నా అదృష్టం... నా ఆలోచనలకు, ప్రయత్నాలకు నాన్నే పట్టకం...!
నాన్నకు నేను, నాకు నాన్న మేరుపర్వతాలం...నాన్న మనసు మహాఖనిజాలగని..!
నాన్న సైతం నాకొక ప్రమాణం చెయ్యాలి.. నాన్నల దినానికి తానొక తొలిపొద్దునౌతానని
నేనుసైతం ప్రమాణంచేస్తాను-నాన్న ప్రయాణంలో ఆశాకిరణాన్నౌతానని..!
నాన్న ఏ ఆరాధన, ప్రసాదాలు కోరక, వరాలిచ్చే పెద్ద దేవుడు..!
నాన్న కోపిస్తే పునాదులే కదుల్తాయి... శపిస్తే జీవనాధారమే వుండదు..!
నాన్న సుఖం నా సుఖంగా, నాసుఖం నాన్న సుఖంగా ముడిపడ్తేనే గొప్పఅందం
నాన్న సన్నిహితమే అనంతమైన వెలుగు... ఆ వెలుగులో నిర్మించుకోవాలి
అద్భుత జీవితం..!
నాన్నది ఒక్క రూపమే కాదు..... ఎన్నోరూపాల్లో...సలహాలు, సహాయం అందిస్తుంటారు.
నాన్నా అనే పిలుపుకి కొండలు, కన్నా అని ప్రతిధ్వనిస్తాయి...!
కన్నా అనే పిలుపుకి కోనలు, నాన్నా అని ప్రతిధ్వనిస్తాయి..!
నాన్నా...కన్నా...లో శబ్ద సౌందర్యం సృష్టికే మధురం..మధురసృష్టి..!
నాన్నల దినంలో నాన్నల విద్యుత్ బల్బులు...పిల్లలు ఫిలమెంట్ తీగలు..!
నాన్నల దిన పర్వదిన నిర్వాహకులే స్విచ్‌లు...!
నాన్నల దినంలో...నాకు నాన్న..నాన్నకు నేనున్నామనుకోకుంటే పూజలే పూజ్యం..
నాన్నలదినమే శూన్యం
నాన్నలదినాన్ని నా మదిలో మరింత సుందరంగా ప్రతిష్టించుకొని పదిలపర్చుకొనేందుకు
నాన్న, నేను...సంబరాలకు సంబరాలమై పంచామృతాన్నందిస్తున్నాం..!
ఈ ఆనందాన్నందుకొని హర్షాన్ని వర్షిస్తూ ఆశీస్సులిస్తున్న దేవతలందరికీ
నా మనఃపూర్వక నమోవాకాలు సమర్పిస్తున్నా...''నాన్నలదినం'
అనిర్వచనీయమైన అమృతకలశం...అపూర్వకానుక..దేదీప్యవేడుక...!

-దోర్నాదుల సుబ్బమ్మ

## "యువతా" ఆలోచించు

జీవన చదరంగంలో ఎత్తులెన్నో
ఆయువు పట్టగలిగితివా విజయం నీదే
బ్రతుకు సంద్రంలో ఆటుపోటులెన్నో
ఎదురీద గలిగితివా ఓటమి పరులదే
అసాధ్యం అసంభవమంటూ తేల్చకు చుక్కానిని
కదలి పొంగే శాంతించును నీ స్థైర్యానికి
అంబరమంటే ఆనందం మీది
అంచున నిలబడి చూసే శాంతం మాది
ఉరకలు వేసే ఉత్సాహం మీది
అలసిసొలసిన నిస్తేజం మాది
అనారోగ్యం తెలియదు మీకు
నిత్యం దాని ధ్యాసే మాకు
విద్యార్థులారా భావి భారత భాగ్యవిధాతలార!
అన్ని తెలుసని అనుకోకండి
ముందరుంది జీవితం మీకు
పంచభూతాలు నేర్పుతాయి నిస్వార్థం మనకు
వంచనన్నది శాపం మానవాళికి
జాతి జాగృతం కావాలి రేపటి తరానికి
పంచివ్వాలి అమృతఫలాలు తరతరానికి
ఆశించకు పరులసొమ్మునెప్పటికి
నేర్పించాలి యిచ్చిపుచ్చుకోవడం భావికి
ప్రకృతి ఒడిలో పరవశించి చూడు
పరమార్థాన్ని దర్శించి పరమాత్ముని వేడు

-డా॥ రెజీనా

---

....

ప్రియతమా!
గుండెను గాయం చెయ్యకు
నీరూపం చెరిగిపోతుంది
నేస్తమా!
మనస్సుని బాధపెట్టకు
నీ ఆలోచనలు దూరమవుతాయి
ప్రాణమా!
నన్ను విడిచివెళ్ళకు
నేను నిస్తేజంగా మారిపోతాను

-లహరి

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

Board Certified pediatrician and
Associate professor Of Pediatrics at UMDNJ

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents as well as advice on location

*Dedicated & Experienced Associates*

Dr. LOVELY MATHEW,
Dr. SONIA VASHI,
Dr. VIJAYA NIMMA,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |
| SOMERSET: | SOMERSET MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans*
*Two Fully Modernized offices with State Of Art Diagnostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway Office Only)*
*Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages.*



"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం"

# BAYSHORE OPHTHALMOLOGY

**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist

**Fellowship trained in Glaucoma**

- Comprehensive eye exams
- Cataract surgery; small incision, no stitch surgery
- Glaucoma surgery
- Laser surgery
- Eyelid surgery
- Diabetic eye exams
- Contact lenses and
- Onsite optical shop

Most insurance plans accepted

Evening hours and Saturdays available

<u>Appointments available at two locations:</u>

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

## Pediatric and Adolescent Care Associates

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# రాబందులు

-ఎన్.ఎస్.ఎన్. మూర్తి
హైదరాబాద్

అమ్మాయికి పురుడు పోయడానికని పల్లెటూరుకెళ్ళి నెల అయినా జానకినుంచి ఉత్తరం రాకపోవడానికి కారణాన్ని వెతుక్కుంటూ పరధ్యానంగా పేపరు చదువుతూ కూర్చున్నాను

ఉన్నట్టుఉండి "పోష్టు" అన్న పోష్టుమేన్ కేకతో ఉలిక్కిపడి, జానకి దగ్గరనుంచి ఉత్తరం వచ్చివుంటుందన్న సంబరంతో ఉత్తరాన్ని అందుకున్నాను. కవరుమీద అడ్రస్ రాసిన తీరుగాని, హేండ్‌రైటింగ్ కాని జానకివి కాకపోవడంతో కాస్త నిరుత్సాహపడి కవరు చించి ఉత్తరాన్ని చదవడం మొదలు పెట్టేటప్పటికి ఆశ్చర్యం, ఆనందం కలిగాయి.

ఉత్తరం వచ్చినది నా చిన్ననాటి స్నేహితుడు రామారావు వద్దనుంచి. మద్రాసులో వున్న ఒక వృద్ధుల ఆశ్రమం నుంచి రాశాడు. కొంతకాలంగా తను అక్కడ వుంటున్నట్లు, నన్ను చూడాలని వుందని, ఒకవారం రోజుల్లో తన దగ్గరకు రమ్మనమని అతిదీనంగా కోరేడు.

అసలు నాకర్థంకాని విషయం రామారావు వృద్ధుల ఆశ్రమంలో ఉండడమేమిటా అని. ఎందుకంటే రామం ఆగర్భశ్రీమంతుడు. ఉన్నత విద్యావంతుడు. తండ్రి ఇచ్చిన ఆస్తిని తన తెలివితేటలతో పదిరెట్లు చేశాడు. బెంగుళూరులో వున్న తెలుగువారిలో మంచిపేరు తెచ్చుకొన్న బిజినెస్‌మాన్‌గా వాడు ఎనలేని కీర్తి సంపాదించాడు.

దురదృష్టవశాత్తు నాలుగేళ్ల క్రితం భార్యపోయినా ప్రయోజకులు, గుణవంతులైన ముగ్గురు కొడుకులతో హాయిగా ఉంటున్నాడని ఏడాదిక్రితం విని ఎంతో సంతోషించాను. ఇంతట్లో ఏమి అయినట్లు? వీడికి, కొడుకులను, కోడళ్లను, మనుమలు, మనుమరాళ్లను వదలుకొని మద్రాసులోని వృద్ధాశ్రమంలో ఉండవలసిన అగత్యం రావడానికి గల కారణం ఎంత ఆలోచించినా నా ఊహకు అందలేదు.

ఎంతో అర్జంటు పనులలో తలమునకలై వున్నా రామం కోరినట్లు మద్రాసు వెళ్లడానికే నిశ్చయించుకొన్నాను. ఎందుకంటే నాకు, రామంకు వున్న అనుబంధం అటువంటిది. వాడికి నేను చాలా ఋణపడి ఉన్నాను.

రామం, నేను బాల్య స్నేహితులం. చిన్నప్పుడు ఒక కంచంలో తిని, ఒకమంచం మీద పడుకునేవాళ్లం. నేను నిరుపేద కుటుంబంలో పుట్టినా, ఆగర్భశ్రీమంతుడైన రామం తన ఐశ్వర్యం మా స్నేహానికి అడ్డురాకుండా చూశాడు. చిన్ననాటినుండి కలిసే చదువుకున్నాం. ఆర్థిక పరిస్థితులు అడ్డువచ్చి నేను మధ్యలో చదువు ఆపేద్దామనుకొన్నప్పుడల్లా తను డబ్బు సహాయం చేసి నేను నిరాటంకంగా ఎం.ఏ. పాస్ అవడానికి సహాయపడ్డాడు.

చదువులయ్యేక, కారణాంతరాలవల్ల మా దారులు, జీవితాలు వేరయ్యాయి. పెద్ద చదువులకని రామం అమెరికా వెళ్లేడు. నేను ఉద్యోగ రీత్యా చాలాకాలం ఉత్తర హిందూస్తానంలో ఉండిపోయేను.

నేను ఏడాదిలో సర్వీసునుంచి రిటైరు అయిపోతాననగా అనుకోకుండా రామాన్ని చాలాకాలం తర్వాత ఢిల్లీలో కలుసుకోవడం తటస్థపడింది.

ఎన్నో ముఖ్యమైన మీటింగులు ఉన్నా ఢిల్లీలో వున్న రెండు రోజులు తీరిక చిక్కినపుడల్లా వాడు ఒక్క నిమిషం కూడా నన్ను వదలలేదు. అప్పుడు ఒకరినొకరి యోగ క్షేమాల గురించి దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత తెలుసుకొన్నాము. వాడు జీవితంలో సాధించిన విజయాలను గురించి, వాడి ఉచ్ఛస్థితి గురించి, పైకి వచ్చినవాడి పిల్లల గురించి విని నేను ఎంతో ఆనందపడ్డాను. నాకున్న పరిధిలో నేను , నా భార్యా పిల్లలతో హాయిగానే ఉన్నానని విని వాడు కూడా సంతోషించాడు.

"ఒరేయ్ సత్యం వీలు చూసుకొని మీ శ్రీమతితో బెంగుళూరు వచ్చి నాతో వారం రోజులు గడపరా. నీ సాంగత్యంలో ఈ రెండు రోజుల్లో నేను పొందిన ఆనందాన్ని నాకు మళ్ళా కలుగచెయ్యరా. ఏ అనుభవంకూడా చిన్ననాటి ప్రాణ స్నేహితునితో గడిపిన మధురక్షణాలకు సమానం కాదురా! నువ్వు తప్పకుండా బెంగుళూరు వస్తావని నాకు మాట ఇవ్వరా" అని ఢిల్లీ విమానాశ్రయంలో వాడు అన్నప్పుడు వాడి కళ్లలో కరుగుతున్న కన్నీటిని నేను చూసి చకితుడనయ్యేను.

"తప్పకుండా అలాగే వస్తానురా" అని ఆనాడు వాడికి ప్రామిస్ చేసినా, ఏదో ఒకపని అడ్డురావడంవల్ల నేను బెంగుళూరు వెళ్లి వాడిని చూడడం కుదరలేదు.

కాలగర్భంలో మూడేళ్ళు కలిసిపోయేటప్పటికి నేను సర్వీసులో రిటైరు అయి హైదరాబాదులో స్థిరపడిపోయేను.

నేను మద్రాసులో ఆ వృద్ధుల ఆశ్రమంలో అడుగుపెట్టి అక్కడి ప్రశాంత వాతావరణాన్ని చూసి ముగ్ధుడనయ్యేను.

అది ఒక పెద్ద ఉద్యానవనం. పరిమళాలు వెదజల్లే పూల మొక్కలతో, చల్లటి నీడనిచ్చే పెద్ద పెద్ద వృక్షాలతో ఆశ్రమం కనులకు విందు చేయడమే కాకుండా, ప్రయాణ బడలికవల్ల అలసిన నా శరీరానికి, రామం గురించి రాత్రంతా ఏవేవో ఆలోచించడంవల్ల బరువెక్కిన నా హృదయానికి చల్లదనాన్ని కలుగచేసింది.

వృద్ధులు నివసించడానికి చిన్న చిన్న ఇళ్లు ఆ పెద్ద వనంలో అక్కడక్కడ వున్నాయి. దాన్ని వృద్ధుల ఆశ్రమం అనడం కన్నా మహనీయులు వుండే తపోవనమని చెప్పవచ్చు.

నన్ను చూసి రామం పట్టలేని ఆనందంతో తనివితీరా కౌగిలించుకొన్నాడు.

వాడుంటున్న కుటీరం ఎంతో బాగుంది. గుబురుగా ఎదిగిన పచ్చటి చెట్లు, రంగు రంగుల పుష్పాలతో నిండిన మొక్కల మధ్య ఎంతో ముచ్చటగా ఉంది.

కుశల ప్రశ్నలు అయి కాఫీ సేవించేక రామాన్ని అసలు వాడు వృద్ధుల ఆశ్రమంలో వుండవలసిన అవసరానికి గల కారణం చెప్పమని అడిగేను. వాడు నా ప్రశ్నను దాటవేసేడు కాని సరియైన సమాధానం చెప్పలేదు.

"ఏరా! రామం! నీ కొడుకులు, కోడళ్లతో ఏమైనా గొడవలు వచ్చేయా? నీ ప్రాణ స్నేహితుడనైన నాతో చెప్పడానికి ఎందుకూ సందేహిస్తావు?" అని కాస్త నిష్టూరంగా అన్నాను.

"ఇప్పుడు మా పిల్లల గొడవెందుకులే? వాళ్లమాట వదిలెయ్యరా" అంటూ టాపిక్ మార్చేశాడు. దాంతో నాలో అప్పటివరకు మిణుకు, మిణుకుమంటూన్న సందేహం బలపడింది. తప్పకుండా రామాన్ని కోడళ్లు, కొడుకులు సరిగా చూసి వుండరు. అందుకే విసిగిపోయి వాళ్లను వదలి, మనశ్శాంతికోసం వృద్ధాశ్రమంలో చేరి వుంటాడు. ఈ రోజుల్లో ఇదేమీ కొత్తకాదుగా. తండ్రి కష్టపడి గణించిన ఆస్తిపాస్తులు ఆనందంగా పంచుకొన్నా, వారి వృద్ధాప్యంలో తల్లిదండ్రులను మమతానురాగాలతో చూసుకొనే కొడుకులెంతమంది వున్నారు. కొడుకులకు ఒక వేళ కృతజ్ఞత, అభిమానం కాస్త వున్నా మరొక తల్లిదండ్రులు కన్న కోడళ్లకు ఎక్కడనుంచి వస్తుంది ప్రేమ అత్తమామల మీద. ఎంతో సంస్కారం ఉన్న స్త్రీలలో తప్ప మామూలు వనితల్లో అటువంటి సుగుణాలు కనపడవు.

తప్పకుండా వాడి కొడుకులు, కోడళ్లు రామంపట్ల అతిక్రూరంగా ప్రవర్తించి వాడిని హింసకు గురిచేసి ఉంటారు.

ఇటువంటి ఆలోచనల్లతో నా బుర్రంతా వేడెక్కి ఆ రాత్రి నిద్రాదేవత కరుణకు కరువయ్యేను.

మరునాడు ఉదయం ఆలస్యంగా నిద్రనుండి లేచిన నన్ను

"ఒరేయ్! సత్యం! చప్పున తెములు. నిన్ను ఈ ఆశ్రమం యజమాని వెంకటయ్యగారికి పరిచయం చెయ్యాలి. ఆయన ఒక ఉన్నతమైన వ్యక్తి. ఆయన్ని కలుసుకొని మాట్లాడితే జీవితంలో ఎటువంటి అద్భుతాలు జరుగుతాయో నీకు తెలుస్తుంది"

రామం మాటలలోని గూఢార్థం అప్పుడు నాకు బోధపడలేదు. మనుషులలోని చిన్న మంచిని గూడా గుర్తించి, దానిని విశేషంగా పొగడడం రామానికున్న సుగుణాలలో ఒకటి. అందుకే వాడు అంట్టున్న విషయానికి అప్పుడు నేను అంత ప్రాధాన్యత ఇవ్వలేదు.

ఆ వృద్ధాశ్రమంలోని మధ్యభాగంలో ఒక రాజభవనం లాంటి పెద్ద మేడ దగ్గరకు మేమిద్దరం చేరుకున్నాం. ఆ భవనాన్ని చూడగానే నాకర్థమయింది. ఆశ్రమ యజమాని కోటీశ్వరుడై వుంటాడని. అటువంటి భాగ్యవంతునితో ఏవిధంగా మసలుకోవాలి,ఎలా మాటాడాలో అన్న ఆలోచనలో ఉన్నాను.

భవనం ముఖద్వారం దగ్గరకు చేరాలంటే చాలామెట్లు ఎక్కాలి. కొద్దిగా గుండె జబ్బుతో బాధపడుతున్న నేను రామంతో అదే మాట అంటే "మా యజమాని ఆ పెద్ద భవనంలో వుండడులే" అని అంటూ రామం నన్ను దాని పక్కనే వున్న చిన్న తాటాకు గుడిసె దగ్గరకు తీసుకొని వెళ్ళాడు. లోపలికి వెళ్లుతున్న రామాన్ని ఆపి "ఇదేమిటి? ఇక్కడకు తీసుకొని వచ్చేవు" అని ప్రశ్నించేటప్పటికి "వెంకయ్యగారు వుండేది దీంట్లోనే" అన్నాడు.

నాకంతా అగమ్యగోచరంగా వుంది. అంత దివ్యమైన పేలస్‌లో ఉండక ఈ మహాత్ముడు ఈ పూరిగుడిసెలో ఉండడమేమిటా? అని ఆశ్చర్యసముద్రంలో మునిగి వున్న నాకు లోపల కనబడిన దృశ్యం నా ఆశ్చర్యాన్ని పదిరెట్లు చేసింది. రామం "వెంకయ్యగారూ! నమస్కారమండి" అని అనగానే అతి సామాన్య వేషధారణలో వుండి చెప్పులు కుడుతున్న ఒక వ్యక్తి తలెత్తి మమ్ములను చూసి "రండి! రండి!" అంటూ ఆహ్వానించాడు.

వెంకయ్యగారు ఎంత బలవంతపెట్టినా రామం ఆయన ముందు కూర్చోలేదు. ఎంతో వినమ్రతతో ఆయన చెప్పే మాటలు వింటున్నాడు.

అంత ధనవంతుడు, సంఘంలో పేరు ప్రతిష్టలు గణించుకొన్న రామం ఆ పూరిగుడిసెలో వుంటూ, చెప్పులు కుట్టుకొనే ఆయనకు వంగి వంగి నమస్కారాలు పెట్టడం నాకేమీ నచ్చలేదు. ఆయనతో రామం ఆశ్రమ విషయాలు చర్చించుతున్న పదినిమిషాలు ముళ్లమీద నుంచున్నట్లే ఉన్నాను.

వెంకయ్యగారితో మాట్లాడ్డం పూర్తి అయిన తర్వాత ఇద్దరం మావాడి కుటీరానికి తిరిగి వస్తున్నప్పుడు "ఒరేయ్ రామం! ఇక్కడి విషయాలు నాకు అగమ్యగోచరంగా ఉన్నాయిరా. మీ ఆశ్రమ యజమాని అంటే ఎంతో దర్జాగా వుంటాడనుకొన్నాను. ఆయన వాలకం చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది. పైగా అంతపెద్ద భవంతిని వదలిపెట్టి ఆ గుడిసెలో ఉండడమేమిటి? అదేకాకుండా ఆ చెప్పులు కుట్టడం యేమిటి? నాకిదంతా ఎంత ఆలోచించినా విడని సమస్యలా ఉందిరా. వివరంగా చెప్పరా బాబు నీకు పుణ్యముంటుంది" అని రామాన్ని కోరేను.

దానికి రామం నావైపు మిర్రున చూసేడు. వెంకయ్యగారి గురించి నేను అంత తేలికగా మాట్లాడ్డం వాడికి నచ్చినట్టు లేదు. అంతలోనే తేరుకొని-

"చూడు సత్యం! మనిషి వేషధారణబట్టి అతని యోగ్యతను నిర్ణయించుకోవడం అంత మంచిది కాదు. వెంకయ్యగారి విషయంలో బాహ్యసౌందర్యం కన్నా అంతఃసౌందర్యానికే మనం ప్రాధాన్యత ఇవ్వాలి.

నాలుగేళ్లక్రితం వెంకయ్యగారి గుడిసె ఈ కాంపౌండు బయట గేటు పక్కగా ఉండేది. అదేగుడిసె ఇప్పుడు ఈ సువిశాలమైన వనం మధ్య నున్న పెద్ద భవంతి పక్కకు చేరింది! ఈ పరిణామం వెనుక ఒక విచిత్రమైన కథ ఉంది. ఈ కథకు, నేను ఆశ్రమ వాసిగా మారడానికి కూడా సంబంధం ఉంది"

"రామం! నువ్వు చెప్పింది వింటూంటే నా ఆశ్చర్యం, కుతూహలం మరీ ఎక్కువ అవుతున్నాయి. ఆ కథ ఏమిటో తెలుసుకోవాలని నాకు ఆరాటంగా వుంది"

* * *

పూర్ణయ్యగారు పేద కుటుంబంలో పుట్టినా తన స్వశక్తివల్ల పైకి వచ్చి మద్రాసులో వున్న తెలుగువారందరిలో ధనవంతుడని పేరు తెచ్చుకొన్నాడు. ఆయన చిన్నప్పుడు దాతల సహాయంతో బి.ఎ వరకు చదువుకొని పాతికేళ్లు నిండకమునుపే మద్రాసు చేరుకొన్నాడు. అక్కడ కలప వర్తకం చేసే తెలుగువారి కంపెనీలో చిన్న ఉద్యోగంలో చేరి, తన తెలివితేటలతో, శక్తికి మించిన పరిశ్రమతో యజమానిని మెప్పించి నాలుగేళ్లలో ఆ కంపెనీలో భాగస్వామి అయ్యాడు. అక్కడనుంచి అతని దశ మారింది.

రంగూన్‌నుంచి టేకు దూలాలు దిగుమతి చేసుకొని వాటిని కలపక్రింద మార్చి లాభాలకు అమ్మేది ఆ కంపెనీ. పూర్ణయ్యగారు పట్టినదల్లా బంగారం అయ్యింది.

కంపెనీ యజమాని ఆకస్మిక మరణంతో ఆ కంపెనీకి తనే ఏకైక యజమాని అయ్యేడు. కొత్తకొత్త కంపెనీలు స్థాపించేడు. అనతికాలంలో కోట్లకు పడగెత్తాడు.

పూర్ణయ్యగారికి సంపదతో సమానంగా సంసారంకూడా పెరిగింది. ఉత్తమసాధ్వి అయిన ఇల్లాలుతో, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లతో ఆనందంగా గడిచింది ఆయన జీవితం. కొడుకులిద్దరికి పెద్దపెద్ద చదువులు చెప్పించేడు. వాళ్లు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. కూతుళ్ళిద్దరుకు కూడా డబ్బున్న సంబంధాలు చేసేడు. రాజభవనాన్ని పోలిన ఆయన గృహం కొడుకులు, కోడళ్ళతో, మనుమలు, మనుమరాండ్రతో ఎప్పుడూ కళకళలాడుతూ ఉండేది.

మద్రాసులోని మన తెలుగువారందరు అదృష్టమంటే పూర్ణయ్యగారిదేనని గొప్పగా చెప్పుకొనేవారు.

పూర్ణయ్యగారికి లక్ష్మీకటాక్షంతోపాటు పెద్ద మనసుకూడా ఉండేది. అందుకే సాంఘిక క్షేమంకోసం జరిగే పనులకు భూరి విరాళాలు ఇచ్చేవాడు. తను పేద కుటుంబంలో పుట్టినమాట, విశేషధనవంతుడైన తర్వాత మరచిపోక అడిగిన పేద విద్యార్థులకు లేదనకుండా ధన సహాయం చేసేవాడు.

కాలం ఎప్పుడూ ఒకలా ఉండదు. పూర్ణయ్యగార్కి అరవై ఏళ్లు సమీపించే టైంలో ఒకనాడు అకస్మాత్తుగా గుండెజబ్బుకు గురి అయి వారి సతీమణి లక్ష్మీదేవి కాలగర్భంలో కలిసిపోయింది.

ఈ హఠాత్సంఘటన పూర్ణయ్యగారిని హతాశుడిని చేసింది. ఆయనలో వేదాంత ధోరణి కొద్దిగా మొదలైంది.

"జీవితం ఎంత బుద్బుదప్రాయమైనదో" అని ఆలోచించడం మొదలుపెట్టేరు. అందుచేతనే తను కష్టపడి గణించిన విశేష సంపదను తన సంతానానికి పంచడానికి పూనుకొన్నారు. లాయరుతో సంప్రదించి తన ఇద్దరు కొడుకులకు, ఇద్దరు కూతుళ్లకు

తన ఆస్తిలో రెండువంతులు పంచి ఒక భాగం తను ఉంచుకొన్నారు. ఆయన వాటాకు వచ్చిన ఆస్తివిలువే కోటి రూపాయలుపైన ఉంటుంది. కొడుకులు, అల్లుళ్లు మంచి ఉద్యోగాల్లో ఉండి, స్థితిమంతులుగా ఉన్నా పూర్ణయ్యగారు చేసిన పంపకాలు ఒక్కరికీ నచ్చలేదు.

కోట్ల రూపాయల విలువచేసే ఆస్తిని తను ఒక్కడూ ఏమి చేసుకొంటాడని, దాన్ని కూడా పంచి పెట్టమని, ఆయన తమతో ఉండవచ్చునని పూర్ణయ్యగారిని ముందుగా ఎంతో నమ్రతతో కోరేరు.

"మీకున్న డబ్బుమాత్రం మీరేమిచేసుకొంటారు ఇప్పుడు. అయినా నా తర్వాత నా పేరనున్న ఆస్తి మీకేవస్తుందిగా" అని పూర్ణయ్యగారు సముదాయించబోయేరు.

అసలు పిల్లలకున్న భయం వేరు. పూర్ణయ్యగారిది ధర్మగుణం. ఉదారస్వభావుడు. ఎక్కడ దానధర్మాలకు తగలేస్తాడో కోట్ల విలువ ఆస్తి అని వారి బాధ.

డబ్బుతో వచ్చిన చిక్కే ఇది. ధనవంతుల ఆశకు అంతు ఉండదు. బిక్షాధికారి అయినవాడు లక్షాధికారి అయితే త్వరలో తను మిలియనీరు అవాలని ఆశిస్తాడు. మిలియనీరు కోటీశ్వరుడు అవాలని కోరుకొంటాడు.

ఉన్నదానితో సంతోషపడి అత్యాశకు పోనివారు బహు అరుదు. డబ్బు మీద అత్యాశ మనిషిలోని మంచితనాన్ని పతనం చేస్తుంది. ఉచ్ఛనీచముల విచక్షణా జ్ఞానం లేకుండా చేస్తుంది. పూర్ణయ్యగారి బిడ్డల విషయంలో అదే జరిగింది. అందుకే ఒకనాడు కొడుకులిద్దరు ఘర్షణకు దిగేరు. ఆయనకు ఆ వృద్ధాప్యంలో అంత ఆస్తి అవసరమేమిటని ప్రశ్నించేరు. దానినికూడా తామిద్దరికి పంచి ఇస్తే ఆయనకు ఖర్చుల నిమిత్తం తలొక పాతికవేలు నెలనెలా ఇస్తామని దానితో ఆయన హాయిగా కృష్ణా, రామా అనుకొంటూ కాలం గడపవచ్చని సలహా ఇచ్చేరు. అదే కాకుండా తమకు భవనమంతా ఇచ్చేసినా, పూర్ణయ్యగారు వాడుతున్న నాలుగుగదులు ఆయన వాడుకోడానికి తమకు అభ్యంతరం లేదన్నారు.

కొడుకుల మాటలు విన్న తర్వాత పూర్ణయ్యగారికి మతిపోయినట్లయింది. కొడుకుల మీద ఉన్న ప్రేమ ఉన్నట్లుండి సన్నగిల్లసాగింది.

కొడుకులు సూచించిన ఏర్పాటుకు ఆయన ససేమిరా ఒప్పుకోలేదు. ఆస్తి అంతా తను స్వయంగా గణించుకొన్నదని, దానిని తన ఇష్టంవచ్చినట్లు చేసుకోడానికి తనకు సర్వ అధికారాలు ఉన్నాయని నిష్కర్షగా చెప్పేరు.

దానితో కొడుకులిద్దరు అలిగి తమకుటుంబాలను తీసుకొని ఇంట్లోంచి వెళ్లిపోయి పట్టణంలో ఇళ్లు తీసుకొని వేరు కుంపట్లు పెట్టుకొన్నారు.

దానితో పూర్ణయ్యగారు ఒక్కరే అయిపోయి నౌకర్లతో అంత పెద్ద భవంతిలో ఉండిపోయేరు. అప్పుడప్పుడు మనుమలు, మనుమరాండ్రు వచ్చి తాతను పలుకరించేవారు. ఇది కనిపెట్టిన తల్లిదండ్రులు పిల్లలను కూడా కట్టడి చేశారు. దానితో పూర్ణయ్యగారు పూర్తిగా ఒంటరివారయ్యేరు.

"ఒరేయ్ రామం వెంకయ్యగారి కథ చెపుతానని పూర్ణయ్యగారి కథ చెపుతున్నావేమిటి" అని నేను వాడి వాక్ప్రవాహానికి అడ్డుతగిలేను.

"పూర్ణయ్యగారి కథతోనే వెంకయ్యగారి కథ ముడి పడి వుంది. నువ్వు అడ్డుప్రశ్నలు వెయ్యకుండా జాగ్రత్తగా విను" అని అంటూ మళ్లా రామం కథ చెప్పడం సాగించేడు.

డబ్బు మహచెడ్డది. అది భార్యాభర్తల మధ్య, అన్నదమ్ముల మధ్య; అక్కా చెల్లెళ్ల మధ్య; కన్న తల్లిదండ్రులు, బిడ్డలమధ్య; దగ్గర చుట్టాలమధ్యా; ప్రాణస్నేహితుల మధ్య విరోధం తెచ్చి పెడుతుంది. వ్యక్తుల మధ్య ఉన్న మమతానురాగాలను నశింపచేస్తుంది.

డబ్బుకోసం ఎంత ఘోర కృత్యానికైనా వడికడతారు మనుషులు. అదే జరిగింది పూర్ణయ్యగారి బిడ్డల విషయంలో. తమ తండ్రి పేరవున్న ఆస్తిదక్కించు కోవడానికై అన్ని ఉపాయాలు ప్రయత్నించేరు.

ముందుగా వేసుకొన్న ప్లానుప్రకారం ఒకనాడు కొడుకులిద్దరు, కూతుళ్ళిద్దరు పిల్లాజెల్లలతో కలిసి పూర్ణయ్యగారి భవంతికి వచ్చేరు. తాము ప్రవర్తించిన తీరుకు ఎంతో పశ్చాత్తాపపడుతున్నట్లు నటించి, ఆ ఒక్క తప్పు కాయమని పూర్ణయ్యగారిని కోరేరు. మరునాడు తమతల్లి తద్దినానికి తప్పక పెద్దవాడి ఇంటికి రావాలని కాళ్లావేళ్లాపడి బ్రతిమాలుకొన్నారు. ఎంతలేదన్నా కన్నపిల్లలు నలుగురూ అలా బ్రతిమాలుతుంటే పూర్ణయ్యగారి మనసు కరిగింది.

మరునాడు తద్దినపు భోజనాలయేక, పిల్లలంతా కలిసి పాతపాటే పాడేరు. తండ్రిని కంటికి రెప్పలా చూసుకునే పూచీ తమదని నమ్మబలికేరు. పూర్ణయ్యగారి పేరవున్న ఇంటిని, ఆయన దగ్గరవున్న డబ్బుని అన్నదమ్ములిద్దరికీ ఇమ్మని, తక్కిన భూములు, నగలు నాణాలను ఇద్దరు కూతుళ్లకు ఇవ్వవలసిందిగా పట్టుపట్టేరు. పూర్ణయ్యగారు తిరస్కరించడంతో ఆయనను పిల్లలంతా నోటికి వచ్చినట్లు దూషించారు. కాటికి కాళ్లు చాచుకొన్న ముసలిముండాకొడుక్కి ఎందుకింత ఆస్తి అని దుయ్య పట్టేరు.

రాత్రి ఫలహారానికి తయారవుతున్న పూర్ణయ్యగార్కి తిండి పెట్టడం బదులు నెత్తిమీద నిప్పులుపోస్తానని పెద్దకోడలు విరుచుకుపడింది.

తనమీద ఎంతో ప్రేమ నటించి తన్ను ఈ విధంగా మోసగించి, దూషించి అవమానించినందుకు పూర్ణయ్యగారు ఎంతో కలతచెందేరు. వారి మనస్సు కకావికలమయింది. తన పిల్లలకు తనమీద ఏమాత్రం ప్రేమ లేదని, వాళ్లు చూపించిన ఆదరణ అంతా నటనని, వాళ్ల దృష్టి అంతా తనపేరమీద ఉన్న ఆస్తిమీదే అని ఆయనకు తేటతెల్లమయింది.

ఇంటికి ఆకలితో, అవమానంతో తిరిగి వచ్చిన పూర్ణయ్యగారు దీర్ఘాలోచనలలో పడ్డారు.

తన పిల్లలను తనభార్య, తను ఎంత గారాబంగా పెంచినది పదే పదే జ్ఞాపకం తెచ్చుకొన్నారు. ఏనాడూ ఏ విషయంలోను వాళ్లకు లోటుచేయలేదు. తన స్వశక్తితో గణించిన కోట్లాది రూపాయలు విలువ చేసే ఆస్తిని వాళ్లకు పంచిపెట్టేరు. అయినా ఏమాత్రం కృతజ్ఞతలేకుండా, బంధం తెంచుకొని తనకు దూరంగా పోయి ఉంటున్నారు. దయాదాక్షిణ్యాలు లేకుండా వృద్ధాప్యంలో ఉన్న తన్ను ఏకాకిని చేసేరు. పైగా తన్ను అనరానిమాటలన్నారు.

కొడుకులిద్దరు తాగుడుకు బానిసలై, గుర్రపు రేసులకు వెళ్లి డబ్బు తగలేస్తున్నారని ఆ మధ్య తన స్నేహితుడు చెప్పగా విని బాధపడ్డాడు. ఇటువంటి వాళ్లకు తన పేర నున్న ఆస్తి కూడా ఇస్తే దానిని కూడా హారతి కర్పూరంలా ఆవిరిచేస్తారు.

ఎంత ఆలోచించినా తన ఆస్తిని వాళ్లకు ఈ పరిస్థితులలో ఇవ్వకుండా ఉండడంకంటె తనకు వేరే మార్గం లేదని నిశ్చయమైన నిర్ణయానికి పూర్ణయ్యగారు వచ్చేరు.

పూర్ణయ్య ఇలా ఆలోచిస్తుంటే కొడుకుల ఆలోచన వేరుగా ఉంది. నయాన్న చెపితే తమతండ్రి దారికి రాడని, ఆయన్ని భయపెట్టైనా ఆస్తి తమ పేర రాయించుకోవాలని నిశ్చయించుకొన్నారు.

పూర్ణయ్యగారు సాయంత్రం ఆఫీసునుంచి తిరిగి వచ్చేటప్పుడు ఇల్లు ఒక అరమైలు దూరం ఉందనగా కారు దిగినడవడం ఆయనకు అలవాటు.

ఆవేళకూడా ఇంటి కాంపౌండువాల్ దాటి గేటును సమీపిస్తున్నారు. అకస్మాత్తుగా ఇద్దరు రౌడీలు ఆయన మీదకు దాడిచేసి విచక్షణారహితంగా కొట్టడం మొదలుపెట్టేరు.

ఈ హఠాత్పరిణామానికి పూర్ణయ్యగారు దిగ్భ్రాంతి చెందేరు. ఏమి జరుగుతుందో గ్రహించేటప్పటికే వాళ్లిద్దరు ఆయనను తలవంచి వీపు మీద గుద్దడం మొదలుపెట్టేరు. ఇంతట్లో పూర్ణయ్యగారి ఇంటిగేటు పక్కన చెప్పులు కుట్టుకొని జీవనం సాగిస్తున్న వెంకడు పరుగున వచ్చి ఆ ఇద్దరు రౌడీలను తన బలమైన బాహువులతో బంధించి క్రింద పడవేసేడు. ఇద్దరిని కాళ్లతో మొహంమీద తన్నడం మొదలుపెట్టేడు.

ఆ రౌడీలిద్దరు భయపడి లేచి పారిపోయేముందు పూర్ణయ్యగారిని ఒకతోపు తోసి పరుగెట్టారు. పోతూ పోతూ వాళ్లు

"ఓరీ ముసలి నక్కా నువ్వు అంత ఆస్తి ఏమి చేసుకొంటావు" అని దూషిస్తూ పోయేరు.

వాళ్లు తోసిన తోపుకు పూర్ణయ్యగారికి మొహంమీద చిన్న దెబ్బ తగిలి రక్తం చిమ్మడం మొదలుపెట్టింది. వెంకడు తన భుజంమీద వేసుకొన్న తువ్వాలును చించి పూర్ణయ్యగారి గాయానికి కట్టుకట్టి నెమ్మదిగా వారిని నడిపించుకొంటూ భవనంలోకి తీసుకొని వెళ్లేడు. ఇంట్లోని నౌకర్లు గాయాన్ని డెట్టాల్ నీళ్లతో కడిగి, ఆయింటుమెంటు రాసి, పూర్ణయ్య వంటికి వేడినీళ్లు కాపడం పెట్టేక షాకునుంచి తేరుకొన్నారు.

వెంకడు ధైర్యంచేసి తనను రౌడీలనుంచి కాపాడేడని పదే పదే నౌకర్లకు చెప్పేరు.

వెంకడు వారి వద్ద సెలవు తీసుకొని వెళ్లేముందు పూర్ణయ్యగారు అయిదు వందల రూపాయలు అతనికి ఇవ్వబోయేరు. ఎంత బ్రతిమాలినా ఆ బహుమానాన్ని వెంకడు తీసుకోలేదు. కష్టంలో వున్న తోటి మానవుని కాపాడడం మనిషిగా తన కనీస ధర్మమని, ఆ స్థితిలో డబ్బున్న పూర్ణయ్యగారే కాదు, కటికబీదవానిని కూడా తను రక్షించేవాడినని జవాబు చెప్పేడు. భగవంతుడిచ్చిన తన దేహ ధారుఢ్యం ఒక మంచి మనిసిని కాపాడడానికి ఉపయోగపడినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని, అదే పదివేలని చెపుతూ వెంకడు పూర్ణయ్యగారి వద్ద సెలవు తీసుకొన్నాడు.

కాసేపటికి పారిపోతూ రౌడీలన్న మాటలు పూర్ణయ్యగారికి జ్ఞాపకానికి వచ్చేయి. దీర్ఘంగా ఆలోచించిన పిమ్మట ఈ దౌర్జన్యానికి కారణం తనకొడుకులేనని తీర్మానించుకొన్నారు.

ఈ విధంగా తన్ను భయపెడితే తనపేరనున్న ఆస్తికూడా వాళ్లకు పంచి, వాళ్ళిచ్చే భరణం పుచ్చుకోడానికి అంగీకరిస్తానని తన పిల్లలు భావించి ఉంటారు.

పూర్ణయ్యగార్కి జరిగిన సంఘటనతో పట్టుదల మరీ ఎక్కువ అయింది. దాంతో తను బ్రతికి వుండగా తనపేరుమీదా ఉన్న ఆస్తిమీద ఆశలు పెట్టుకోవద్దని పిల్లలందరికీ ఉత్తరాలు రాసి పడేశారు.

కొడుకులిద్దరు తమపథకం పారనందుకు విచారిస్తూ తమ ఆశ నెరవేర్చుకోడానికి వేరే మార్గాలు వెదకటం మొదలుపెట్టేరు.

కొడుకులిద్దరిలో రెండవవాడు మరీ దుర్మార్గుడు. వాడి బుర్రచెడు ఆలోచనలతో ఎప్పుడూ నిండి ఉంటుంది.

ఒకనాడు అన్నగారింట్లో అక్కచెల్లెళ్లిద్దరితో అన్నగారితో సమావేశం ఏర్పరిచేడు.

"చూడండి!! ముసలాడు ఏమిచేసినా మనదారికి వచ్చేటట్టు లేదు. ఆయనకు మతిస్థిమితం లేదని, ఆయన పేరవున్న ఆస్తిని అన్యులు అన్యాయంగా రాయించుకోడానికి ఆస్కారం వుంది కాబట్టి, ఆయన పేర వున్న ఆస్తిని ఆయన పిల్లలమైన మనకు స్వాధీనం చేయించాలని కోర్టులో దావా వేద్దాం" అని సలహా ఇచ్చేడు. తక్కిన ముగ్గురు ఈ ప్లాను బాగుందంటూ చిన్నవాడు చెప్పిన దానికి తాళం వేసేరు. మరునాడు వకీలును సంప్రదించి కోర్టులో దావా వేసేరు.

పూర్ణయ్యగారి అదృష్టంకొద్దీ ఆయనకు మార్నింగ్ వాక్‌లో కూడా వచ్చే మిత్రులలో ఒకరైన జడ్జి బాబూరావుగారి దగ్గరకే ఆ కేసు తీర్పుకు వచ్చింది.

వాద ప్రతివాదనలు విన్న తరువాత బాబూరావుగారు తను ఇచ్చే తీర్పు ధర్మంగా ఉండడమేకాకుండా ఏవిధమైన ఆరోపణలు తనమీదకు రాకూడదన్న ఉద్దేశంతో మెడికల్ బోర్డు పూర్ణయ్యగారిని పరీక్షించి మతిస్థిమితం తప్పిందా లేదా అన్న విషయాన్ని తేల్చి చెప్పాక తన తీర్పు వెల్లడిస్తానని అన్నారు. మెడికల్ బోర్డు పూర్ణయ్యగారిని క్షుణ్ణంగా పరీక్ష చేసి ఆయనకు ఎటువంటి మానసిక వ్యాధి లేదని తేల్చి చెప్పారు. పూర్ణయ్యగారి పిల్లలు తెచ్చిన అభియోగంలో పసలేదని జడ్జిగారు కేసుకొట్టేశారు.

కన్నతండ్రిమీద లేనిపోని అభియోగం మోపి తన్ను కోర్టుకీడ్చినందుకు తన పిల్లలమీద విపరీతమైన ఏహ్యత పుట్టింది పూర్ణయ్యగారికి. హృదయాంతరాలలో వాళ్లమీద దాగివున్న ఇసుమంత ప్రేమకూడా హరించిపోయింది.

ఏదిఏమైనా తను బ్రతికి ఉండగా వాళ్లకు తన పేరుమీద వున్నవాళ్ళకు చెందేటట్లు రాయకూడదని దృఢనిశ్చయానికి ఆయన వచ్చేశారు. తన తరువాత ఏమైనా తనకు అవసరంలేదని తలపోశారు.

తండ్రిమీద తెచ్చిన అబద్ధపు అభియోగం వీగిపోవడంతో తండ్రిని లొంగతీయడానికి వేరే దారులు వెతుకుతున్నారు ఇద్దరు కొడుకులు.

మరోపక్షం రోజులు ఏ గొడవలు లేకుండా గడిచిపోయేయి. పిల్లలు మరో ఉపాయం వెతుక్కుంటుంటే ఒక ఉదయం దినపత్రికల్లో పూర్ణయ్యగారి పేరు పెద్ద అక్షరాలతో ఒక వార్త పడింది. ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో వరదలకు గురి అయిన బాధితులకు పూర్ణయ్యగారు పదిలక్షల రూపాయలు విరాళం ఇచ్చినట్లు ప్రకటన వెలువడింది. దాంతో ఆయన కొడుకులకు ఏదో ఒకటి చేసి త్వరలో తమ కోరిక నేరవేర్చుకోవాలన్న ఊహ మరీ బలపడింది. వాళ్లు ఏమిచేసినా ఆడపిల్లలిద్దరు, వాళ్ల భర్తలుతోసహా సై అంటే సై అని అనేలావున్నారు. వాళ్లకు కావలసినది తండ్రిపేర ఉన్న ఆస్తిలో వాటా.

తండ్రి ఎలాగూ ముసలివాడయిపోయేడు. ఎన్నో ఏళ్లు బ్రతకడు. అందుచేత ఆయన్ను అంగవిహీనుడుని చెయ్యడమో లేక కడతేర్చడమో మంచిదని దుష్ట చతుష్టయం నిర్ణయించుకొంది. ఏమాత్రం ఆలస్యం చేసినా ముసలాడు తనదగ్గరవున్న డబ్బును, ఆస్తిని దానధర్మాలకు తగలేస్తాడు అని భావించేరు, ఎంతో ప్రేమతో పెద్ద వాళ్లను చేసిన పూర్ణయ్యగారి హృదయంలేని బిడ్డలు.

ఒకనాడు సాయంత్రం పూర్ణయ్యగారు వ్యాహ్యాళి ముగించుకొని ఇంటికి చేరుకొంటున్నారు. గేటువద్దకు చేరుకోడానికి మరో కొద్ది క్షణాల కాలం పడుతుంది. ఇంతట్లో విపరీతమైన వేగంతో ఒక లారీ వారిమీదకు దూసుకొని రావడం చెప్పులు కుట్టుకుంటున్న వెంకడు చూశాడు. ఏదో ప్రమాదం ముంచుకొస్తుందన్న విషయం గ్రహించిన వెంకడు ఒక్క ఉదుటన లేచి పూర్ణయ్య గారిని పట్టుకొని రోడ్డుపక్కకు తోసేడు. ఇంతలో లారీ రానేవచ్చింది. వెంకడిని రాసుకొంటూ పోయింది. వెంకడికి చేతిమీద పెద్దగాయమయింది. కాని ప్రాణాపాయం కలగలేదు.

వెంకడు సమయోచితంగా ప్రవర్తించి తనకు రాబోయే ఆపదను లెక్కచేయకుండా పూర్ణయ్యగారిని కాపాడకపోతే వారికి అదే ఆఖరి రోజయ్యేది.

భవనానికి చేరగానే పూర్ణయ్యగారు ఫోను చేసి డాక్టరును వెంటనే రప్పించారు. వెంకడుకు తగిన చికిత్స చేసి డాక్టరు వెళ్లేక పూర్ణయ్యగారు వెంకడిని రాత్రి భవనంలోనే

ఉండి మరునాడు వెళ్లమన్నారు. కాని, వెంకడు తన పెళ్లాం పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారని, ఇంటికి వెళ్లిపోతానన్నాడు. పూర్ణయ్య గారు డ్రైవరుని పిలిచి వెంకడిని అతని ఇంటివద్ద దించి రమ్మన్నారు.

కాని, కారులో వెళ్లడానికి వెంకడు మర్యాదపూర్వకంగా తరస్కరించాడు. తనకు పెద్దగా ఏమీ అవలేదని తను రోజూ వెళ్తున్నట్లే ఎలక్ట్రిక్ ట్రైను మీద వెళ్లిపోతానని చెప్పాడు.

వెంకడి సంసార విషయాలు తెలుసుకొని అతనిలో ఉన్న సభ్యతకు, సంస్కారానికి అచ్చరువందేరు.

వెంకడు చెప్పులు కుట్టుకుని జీవిస్తున్నా ఎంతో ఆనందంగా పెళ్లాంపిల్లలతో జీవన యాత్ర సాగిస్తున్నాడు.

ఇద్దరు కొడుకులను బాగా చదివిస్తున్నాడు. పెద్దవాడు ఇంటర్మీడియట్‌లో, రెండవవాడు పదవక్లాసులో ఉన్నట్టు విని పూర్ణయ్యగారు ఎంతో సంతోషించారు.

మరో విషయం విని పూర్ణయ్యగారు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యేరు. తన కొడుకులు చదువుకొంటున్నా, కులవృత్తి వాళ్లు మరువలేదని, ఇంటి దగ్గర సమయం దొరికినప్పుడల్లా చెప్పులు కుడతారని వెంకడు చెప్పాడు.

అదేకాక పిల్లలిద్దరు తల్లిదండ్రులను పూజిస్తారని, వారి ఆజ్ఞ జవదాటరని కూడా చెప్పాడు వెంకడు.

తనపెళ్లాంపిల్లలే కాకుండా తనతో తన వృద్ధ తల్లిదండ్రులు ఉన్నట్లుగా కూడా వెంకడు చెప్పాడు.

తన స్వశక్తితో ఊరికి కాస్త దూరంలో చిన్న ఇల్లు కట్టుకొని హాయిగా జీవిస్తున్నట్లు వెంకడు చెప్పిన మాటలు విని ఆయన ఎంతో ఆనందించారు.

వెంకడు వెళ్లిన తర్వాత పూర్ణయ్యగారు దీర్ఘాలోచనలో పడ్డారు. ప్రపంచ రీతులు ఎంత విచిత్రంగా ఉంటాయో అన్న ఆశ్చర్యంలో పడ్డారు.

అందరూ నీచంగా చూసే అధమకులంలో పుట్టిన వెంకడు స్వశక్తితో ధర్మపథంగా డబ్బు గణించుకొంటూ, పెళ్లాంబిడ్డలతో ఎంతో హాయిగా బతుకుతున్నాడు.

తల్లిదండ్రులను దగ్గర పెట్టుకొని పోషిస్తున్నాడు.

వెంకడికి చదువు సంధ్యలు లేవు. డబ్బుమీద అత్యాశలేదు. ఏమీ స్వార్థం లేకుండా తనకు ఏమీ కాని ఒక వ్యక్తిని ప్రాణాపాయం నుండి కాపాడాడు. పారితోషికంగా తను డబ్బు ఇస్తానన్నా తిరస్కరించాడు.

విద్యాగంధం లేక, పేదరికంలో వున్నా వెంకడులో అపురూపమైన సభ్యత సంస్కారాలు ఉన్నాయి. అదేకాకుండా విద్యకు, సంస్కారానికి కూడా ఏమీ సంబంధం లేనట్లుంది.

డబ్బున్నవాళ్లు, విద్యావంతులు తప్పనిసరిగా సంస్కారవంతులు కానక్కరలేదు. అలాగే బీదవారు, విద్యావిహీనులు సంస్కారం లేనివారని చెప్పలేము.

తన బిడ్డలు పెద్ద చదువులు చదివారు. ధనవంతులు. కాని, వారిలో సభ్యత, సంస్కారం పూర్తిగా మృగ్యం. వాళ్లకు ఇంకా డబ్బు పోగు చేయాలనే దురాశ. దాన్ని సాధించడానికి ఏ వక్రమార్గమైనా వాళ్లకు ఫర్వాలేదు. డబ్బుకోసం, కని, పెంచి, విద్యాబుద్ధులు చెప్పించిన తండ్రినే హత్య చేయడానికి పూనుకొన్న కిరాతకులు.

ఆలోచించి, ఆలోచించి పూర్ణయ్యగారు ఆ రాత్రి నిద్రకు దూరమయ్యారు. కాని, ఒక దృఢ నిర్ణయానికి వచ్చారు.

తనకు వయసుమీద పడుతూంది. ఆరోగ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంది. తన తర్వాత తన పేరనున్న ఆస్తి గురించి బిడ్డలు నలుగురు తమలో తాము కీచులాడుకోకూడదు. ఎంతలేదన్నా వాళ్లు తన కన్న బిడ్డలు. వాళ్లు క్షేమంగా ఉండాలి. అందుకని తను వెంటనే వీలునామా రాయాలని నిశ్చయించుకొన్నారు.

అలాగే మరునాడు వకీలును పిలిచి వీలునామాను పూర్తిచేశారు. దాన్ని సమర్థవంతంగా అమలు పరచడానికి నలుగురు పెద్దమనుషులను ట్రస్టీలుగా నియమించారు.

ఒకరు రిటైర్డు జడ్జి రంగధామంగారు. రెండవవారు డైరక్టరు జనరల్ ఆఫ్ పోలీస్ సుదర్శన్‌గారు, ప్రముఖ పారిశ్రామికవేత్త రామబ్రహ్మంగారు మూడవవారు. నాలుగవ వ్యక్తి లాయర్ శ్రీనివాస్‌గారు.

విల్లుకు సంబంధించిన అన్ని పనులు నాలుగు రోజుల్లో పూర్తి చేశారు. నలుగురు ట్రస్టీలకు తన అభిమతం పూర్తిగా తెలియ చేశారు. ఎట్టి పరిస్థితులలోనైనా తన వీలునామాను అక్షరాలా అమలు చేయాలని వారిని కోరారు.

వీలునామా రాసిన పదిహేను రోజులకు పూర్ణయ్యగారు హఠాత్తుగా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయేరు. రాత్రి నిదురపోయిన మనిషి ఉదయం మళ్లా లేవలేదు.

పూర్ణయ్యగారి హఠాన్మరణం పట్టణమంతా దావానలంలా వ్యాపించింది. వెంటనే వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు పెక్కుమంది వారింటికి చేరుకొన్నారు. వారిలో ట్రస్టీలు నలుగురు కూడా ఉన్నారు. అందరూ పూర్ణయ్యగారి మృతదేహాన్ని దర్శించి, పూలదండలతో పూలగుత్తులతో ముంచెత్తేరు.

పూర్ణయ్యగారి నలుగురు బిడ్డలు తండ్రి అకస్మాత్తు మరణవార్త వినగానే తమ పిల్లలతో సహా ఆఘమేఘాలమీద పూర్ణయ్యగారి ఇంటికి చేరుకొన్నారు. తండ్రిపోయేడన్న విచారం కన్న మొత్తానికి తండ్రిపేరనున్న ఆస్తి తమకు చిక్కబోతుందన్న సంతోషమే వారి మనసుల్లో ఎక్కువగా ఉంది.

కాని, పైకి మాత్రం బుడి, బుంది దుఃఖాలు తీస్తూ వచ్చేరు. వారికి ఇంట్లోని పెద్ద హాలులో కనబడిన దృశ్యం కొంచెం ఆశ్చర్యం కలిగించింది.

శవానికి నాలుగు వైపులా నలుగురు పోలీసులు ఉన్నారు. వారితో పాటు యూనిఫారమ్‌లో వున్న పోలీసుడైరెక్టరు జనరల్, తక్కిన ట్రస్టీలు శవం పక్కన ఉన్నారు.

తండ్రి శవం దగ్గరకు చేరుతున్న పూర్ణయ్యగారి నలుగురు బిడ్డలను డి.జి. గారైన సుదర్శన్‌గారు 'ఆగండి' అని కేకవేశారు.

"మీరు నలుగురు మీ తండ్రిగారి శవాన్ని తాకడానికి వీలులేదు. మీరు కాదు కూడదని శవాన్ని ముట్టుకోడానికి ప్రయత్నిస్తే పోలీసులు బలప్రయోగం చేసి మిమ్మల్ని గెంటివేస్తారు" పిల్లలకు సుదర్శన్‌గారు అంటున్న మాటలు అర్థంకాలేదు. "మా తండ్రి శవాన్ని ముట్టుకోకూడదని మమ్మలను శాసించడానికి మీరెవరు? మీకెవరిచ్చేరు ఈ అధికారం?" అంటూ పూర్ణయ్యగారికొడుకులిద్దరు సుదర్శన్‌గారిని నిలదీశారు.

వచ్చిన జనమంతా జరుగుతున్నదేమిటో అర్థంకాక ఆశ్చర్యంగా చూస్తున్నారు.

కొడుకులిద్దరు సుదర్శన్‌గారి మాటలను పెద్ద లెక్కచేయకుండా "పోయిన ఆయన మమ్మలను కన్నతండ్రి. మమ్మలను పెంచి పెద్దచేసినవాడు. ఆయన శవం మీదనే కాకుండా, ఈ భవనం, ఈ ఆస్తి అన్నిటిమీద ఆయన కుమారులైన మాకు సర్వహక్కులు ఉన్నాయి. మీరు ఎంత పెద్ద ఉద్యోగి అయినా మమ్మలను అడ్డుకోడానికి మీకు ఉన్న హక్కు ఏమిటి?" అని గద్దించి అడిగారు.

దానికి సుదర్శన్‌గారు ఏమీ జంకకుండా నెమ్మదిగా ఇలా అన్నారు.

"మీరు అనుకొన్న విషయాలు నిజమే. కాని, ఇప్పుడు పూర్ణయ్యగారి శవం మీద గాని, ఆయన పేరుమీదవున్న ఆస్తి మీద కాని మీకు ఎట్టి హక్కులు లేవు.

మీకు మరొక్క ముఖ్య విషయం చెప్పాలి. పూర్ణయ్యగారి శవాన్ని మీరు తాకకుండా ఉండడమే కాకుండా మీ తండ్రి తలకు మీరు కొరివిపెట్టడానికి కూడా వీలులేదు. వారి పేరనున్న ఆస్తిలో మీకు చిల్లిగవ్వకూడా రాదు. అటువంటి ఆశలు మీరు పెట్టుకోవద్దు".

ఈ హఠాత్పరిణామానికి పూర్ణయ్యగారి బిడ్డలు నలుగురు చేష్టలుడిగి కాసేపు నిలబడిపోయారు. అంతలో కొడుకులిద్దరూ తేరుకొని "మా తండ్రి శవానికి దహనసంస్కారాలు ఆయన కొడుకులమైన మేము చెయ్యకపోతే ఏ రక్తసంబంధము లేని మీరు చేస్తారా?" అని హేళనగా అడిగారు.

"అదేమీకాదు. దానికి వేరే వ్యక్తి వున్నాడు"

"ఆయనెవరో మరి చెప్పండి. అది కూడా విని సంతోషిస్తాం".

"ఆ పవిత్ర కార్యానికి నియమితుడైనవాడు ఈ భవనం గేటు పక్కన చెప్పులు కుట్టుకొని బ్రతుకుతున్న ఒక ఉత్తమమైన వ్యక్తి వెంకడు" అని అంటూన్న సుదర్శన్‌గారి మాటలు విని పూర్ణయ్యగారికొడుకులిద్దరు మతిపోయినట్లు, నిశ్చేష్టులై నుంచున్నారు.

"అసలు విషయం చెప్పడానికి ఇంక జాగుచేయను. నేను మీతో చెప్పిన విషయాలన్ని నేను కాని, మరొకరు కాని పుట్టించినవి కావు. మిమ్ములను కని, అల్లారుముద్దుగా పెంచి, విద్యాబుద్ధులు చెప్పించిన మీ కన్నతండ్రి తన వీలునామాలో స్పష్టంగా రాసిన విషయాలు. కావాలిస్తే చదువుకోండి" అని అంటూ సుదర్శన్‌గారు పూర్ణయ్యగారి విల్లును పెద్దకొడుకు చేతిలో పెట్టారు.

విల్లు చదివిన కొడుకులిద్దరికి మొహాలలో రక్తంబొట్టు కూడా లేకుండా పోయింది. వెంటనే ప్లేటుమార్చి కాళ్లబేరానికి వచ్చారు.

మేము కొన్ని తప్పులు చేసిన మాట నిజమే. దానికింత శిక్ష వెయ్యడం ధర్మంకాదు. మా తండ్రికి మాపై కలిగిన తాత్కాలిక కోపంతో ఇలా రాసివుంటారు. పెద్దవారైన మీరు మమ్ములను మన్నించి మాకు మా ఆస్తిని మాకు దక్కనివ్వండి' ' అని అంటూ సుదర్శన్‌గారిని బ్రతిమాలుకొన్నారు.

సుదర్శన్‌గారు ఏదో చెప్పబోయేలోపల రిటైర్డు జడ్జి రంగనాథంగారు కలగజేసుకొని "అదేమీ కుదరదు. మీ తండ్రి అభిమతం మేము తూచ తప్పకుండా పాటిస్తాం.

పూర్ణయ్యగారు నాకు చాలా కాలం నుంచి తెలుసు. ఆయన ఉత్తమ పురుషుడు. కరుణాసాగరుడు. ఎన్నో దానధర్మాలు చేశారు. ఏనాడూ ఎవరి మనసు ఎరిగుండి బాధపెట్టలేదు.

అటువంటి మహనీయుని కడుపున పుట్టిన చీడపురుగులు మీరు నలుగురు.

కని, పెంచి, మిమ్ములను అల్లారు ముద్దుగా చూసుకొని, ఉన్నత విద్యలు చెప్పించి, తన స్వశక్తితో గణించుకొన్న అపారమైన ఆస్తిని మీకు పంచిపెట్టేరు. అటువంటి తండ్రి మనస్సును మీరు అనేక విధాల గాయపరచేరు. ఆఖరుకు ఆయనను డబ్బుకోసం హతమార్చడానికి కూడా వెనుదీయని కిరాతకులు మీరు. మీరు నలుగురూ పిల్లలుకాదు. రాబందులు. కాదు రాబందులుకన్నా మీరు హీనం. ఎందుకంటే రాబందులు మనిషిపోయిన తర్వాత శవాన్ని పీక్కొని తింటాయి. కాని, మీరు మీనాన్న గారిని బ్రతికుండగానే పీక్కొని తిన్నారు. మీరు నరరూప రాక్షసులు. మీ మొహాలు చూస్తే మహాపాపం. మీరు వెంటనే ఇక్కడనుంచి కదలకపోతే పోలీసులచే గేటు అవతలికి గెంటించవలసి వస్తుంది" అని అంటూ విరుచుకుపడ్డారు.

పరిస్థితి విషమించేలా వున్నదని గ్రహించిన పూర్ణయ్యగారి నలుగురు పిల్లలు హతాశులై వెనుతిరిగి తమ పిల్లలతో వచ్చిన దారినే వెళ్లిపోయేరు.

తరువాత రంగనాథంగారు వెంకడుకు కబురు పెట్టారు. వెంకడు రాగానే పెద్దలంతా పూర్ణయ్యగారి అభిమతం ప్రకారం వెంకడుచే పూర్ణయ్యగారి శవానికి శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు చేయించారు.

తక్కిన తంతులన్ని ముగిసిన తర్వాత ట్రస్టీలు నలుగురు ఆస్తి విషయంలో పూర్ణయ్యగారు వీలునామాలో వ్రాసిన విషయం వెంకడుకు చెప్పేరు.

దానికి వెంకడు ఇచ్చిన సమాధానం ఆ నలుగురిని అబ్బురపరచింది. ఈ రోజుల్లోకూడ వెంకడులాంటి ఉత్తముడు వుంటాడా అని ఆశ్చర్యచకితులయ్యారు.

వాళ్లకు అప్పుడు వెంకడు నిలువెత్తు ఆదర్శపురుషునిగా కనపడ్డాడు. అతనికి చేతులెత్తి నమస్కరించబుద్ధివేసింది. అప్పటినుంచి అతనిని వెంకడూ అని సంబోధించకుండా వెంకయ్యగారు అని అనడం మొదలుపెట్టారు.

ఆస్తి విషయంలో ట్రస్టీలు మాట్లాడేటప్పటికి వెంకడు పూర్ణయ్యగారు తనకు ఇవ్వదల్చుకొన్న అంత పెద్ద ఆస్తిని తృణప్రాయంగా ఎంచి తీసుకోడానికి నిరాకరించాడు.

ఎంతో వ్యధిత హృదయంతో, తనపై వున్న ప్రేమతో, పెద్ద మనసుతో పూర్ణయ్యగారు తనపేర ఆస్తిరాసి ఉండవచ్చు. కాని, దానిలో ఒక్క రూపాయి అయినా తనకోసం ఖర్చుపెట్టుకోవడం తనకు ఎంత మాత్రం ఇష్టంలేదని ఖరాఖండిగా చెప్పివేశాడు. తన స్వశక్తిమీద గణించుకొని, తన సంసారాన్ని పోషించుకోవడమే తన ధర్మమని, అదే తనకు అమితమైన సంతోషం ఇస్తుందని చెప్పేడు. డబ్బు విషయంలో తనకు ఎటువంటి ఆశలుకాని, ఆకాంక్షలుకాని లేవని ట్రస్టీలకు సవినయంగా విన్నవించుకొన్నాడు.

దానికి రంగధామంగారు వెంకడి అత్యున్నత వ్యక్తిత్వాన్ని మనసులోనే మెచ్చుకొంటూ ఇలా అన్నారు.

"వెంకయ్యగారూ! పూర్ణయ్యగారు తన మనస్పూర్తిగా మీమీద వున్న గౌరవంతో, ప్రేమతో తన పేర వున్న ఆస్తిని మీకు చెందాలని రాశారు.

వారి అభిమతం మీరు తీర్చకపోతే వారి ఆత్మక్షోభిస్తుంది. దానికి శాంతి కలుగదు. అందుచేత వారికోరినట్లు నడుచుకోవాలి"

రంగధామంగారి మాటలకు తక్కిన ముగ్గురు ట్రస్టీలు వంత పలికారు.

"మీరు పెద్దలు నలుగురు చెపుతున్నారు కాబట్టి మీరు అడిగినట్లు నడుచుకొంటాను. కాని ఒక షరతు. ఆస్తి నా పరమైనా దానిలో ఒక్కరూపాయికూడా నాకోసం ఖర్చు పెట్టను. అందుచేత ఒక సత్కార్యం చేయడానికి నిశ్చయించుకొన్నాను.

వృద్ధాప్యంలో కన్న బిడ్డల ప్రేమాదరాభిమానాలకు దూరమైన తల్లిదండ్రులు పూర్ణయ్యగారిలాగే ఈ సంఘంలో అనేకమంది ఉంటారు. వారికోసం ఒక ఆశ్రమం స్థాపించి పూర్ణయ్యగారి జ్ఞాపకార్థం దానికి "పూర్ణయ్య వృద్ధుల ఆశ్రమం" అని నామకరణం చేద్దామని నా ఊహ. ఈ ఆస్తిని, ఈ సువిశాలమైన తోటను, ఈ పెద్ద భవంతిని ఆ వృద్ధాశ్రమం స్థాపించి, నడపడానికి వినియోగిద్దాం. ఆశ్రమ నిర్వహణకు మీరేట్రస్టీలుగా ఉండాలి.

నేను చేయదలచుకొన్నది మాత్రం ఒకటి ఉన్నది. అది పూర్ణయ్యగారి ఇంటిగేటు పక్కన ఉన్న నా గుడిసెను ఈ భవనం పక్కకు మార్చి నాకులవృత్తిని కొనసాగించుకొంటూ, అదే సమయంలో ఈ ఆశ్రమాభివృద్ధికి అహర్నిశలు పాటుపడతాను".

వెంకయ్యగారి ఆలోచనతో ట్రస్టీలు నలుగురు ఏకీభవించారు. వారి హృదయాలలో వెంకయ్యగారి మహోన్నత వ్యక్తిత్వం చెరగని ముద్రవేసింది.

"ఇదిరా సత్యం ఈ ఆశ్రమం, దీని యజమాని అయిన వెంకయ్యగారి చరిత్ర. నేను చెప్పినదంతా విన్న తర్వాత వెంకయ్యగారి ముందు నేను అంత భక్తిశ్రద్ధలతో వుండడంలో తప్పు ఉందంటావా?" అని నా స్నేహితుడు రామారావు ప్రశ్న వేశాడు.

"అదేమీ లేదురా.. వెంకయ్యగారి మహోతన్నత భావాలకు, వారి అపురూప;మైన వ్యక్తిత్వానికి నా హృదయపూర్వక జోహార్లు. వారి కథ విన్నాక పేదవాడు, విద్యాగంధం లేనివాడికి, ఉత్తమ సంస్కారం, సభ్యత ఉండవనుకోవడం ఘోరతప్పిదమనిపిస్తుంది. వెంకయ్యగార్కి ఇక్కడనుంచే చేతులెత్తి నమస్కరిస్తున్నాను' అని అన్నాను.

"ఒరేయి! సత్యం! ఈ ఆశ్రమంలో నేను చేరడానికి కారణం నా కొడుకులవల్లకాని, నా కోడళ్లవల్లకాని, వచ్చిన సమస్య ఏమీ కాదు. వాళ్లు అందరు నన్ను ఎంతో ఆదరణతో చూసుకొనేవారు. నేను దూరంగా వున్నా ఇప్పటికీ అలాగే చూసుకొంటున్నారు.

కొంతకాలం క్రితం నా స్నేహితుడిని ఒకణ్ణి చూద్దామని ఈ వృద్ధాశ్రమానికి వచ్చినపుడు ఈ ఆశ్రమ పవిత్ర వాతావరణాన్ని చూసి, ఇది ఆవిర్భవించిన తీరు, దీని యజమాని వెంకయ్యగారి అమోఘమైన చరిత్ర విని నేను ముగ్ధుడనయ్యాను.

అప్పుడు నాకనిపించింది. జీవితంలో నేను నిర్వర్తించవలసిన బాధ్యతలన్నిటిని నెరవేర్చాను. నా కొడుకులు ముగ్గురు వారి సంసారాలతో సుఖంగా ఉన్నారు. నాకు ఇంట్లో ఎట్టి సమస్యలు లేకపోయినా కాలం ఎప్పుడూ ఒకలావుండదు కదా. సమస్యలు ఉత్పన్నమయేలోపల నేనే పిల్లలకు దూరంగా ఉండడం వాళ్లకు, నాకు మంచిదనుకొన్నాను. నాచరమ జీవితం గడపడానికి ఈ పవిత్రమైన వృద్ధాశ్రమంకన్నా మంచి చోటు నాకు ఎక్కడా దొరకదు. అందుకే ఇక్కడ చేరి వెంకయ్యగార్కి చేదోడు వాదోడుగా ఉంటున్నాను. నా శాయశక్తులా ఇక్కడ నివసిస్తున్న వయోవృద్ధులకు సేవ చేస్తున్నాను. నా మనస్సు ఎంతో ప్రశాంతతతోవుంది. పుణ్యం, పురుషార్థం ఈ ఆశ్రమంలో నాకు దొరుకుతున్నాయి" అని అంటూ రామారావు తన కథనాన్ని ముగించాడు.

నేను కూడా నా అనుంగు స్నేహితుడు రామారావు అడుగుజాడల్లో నడిస్తే మంచిదేమో అని అనుకొంటూ హైదరాబాదుకు పోయే రైలు ఎక్కాను. ❑

---

## "నిత్యవర్తమానత్వం"

అలలులేని నదీ జలాల
ఉరికే పరుగుల అలలు
మౌనానికి కౌగిలింత
శూన్యానికి పులకరింత
ఎగిసే మంటలు సెగలు
ఘనీభవించి మంచుగుహలు
వ్యాకులమై స్నిగ్ధత్వం
పరవశించి నిర్వేదం
కోరిక చెలమలు చెలమలు
ఈ దిన మనసుకు అలసట
కోరిక కన్నీటి తడిసి
మంటల కాస్సేపు రమించి
శూన్య వీధి సంచరించి
ఒళ్ళంతా ఆక్రమించి
ప్రతి అణువున జీవించి
తృప్తిపడిందది వింతగ
పంతానికిపోయి ఆత్మ
పండు వెన్నెలంటి పాట
తాపం అభిరామంతో
పూలరాశులన్ని జల్లి
ఒళ్ళంతా పులకరింత
శరీరం తన సామ్రాజ్యం!
తన మనసేమరురాజ్యం!
బుద్ధితాను గుఱ్ఱమెక్కి
